THE ANDHRA PATRIKA - MADRAS.

ఆంధ్రపత్రిక

Reg. No. M. 1118 4 పేజీలు వెల 1 అణా.

సంపుటం 40. సంచిక 354 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సోమవారము 29-8-1954

"నందికొండ"కు సాధ్యమైనంత త్వరలో కేంద్ర అనుమతి: హైద్రాబాద్ మంత్రి ప్రకటన

—3వ పేజీ

ఐరిష్ డర్బీ స్వీప్ డ్రా 29 & 31.5.54. రేసు 2.6.54

టికెట్లు 1 కు రు. 14/- 6 టికెట్లు రు. 70/-లు. డ్రాకు ముందుగ రసీదులు పొందుటకు 18.4.54 లోపున టికెట్లు కొనుక్కోండి. సరుగ హోల్‌సేలు పొందుటకు రు. 1-4-0 లు అవసరం. ప్రైజు లిస్టు ఆ. 6/-లు. బారాబాజీ (ఒరిస్సా ప్రభుత్వపు అనుమతి పొందినది) లాటరీ టికెటు 1 కు రు. 1/-. 12 టికెట్ల పుస్తకం రు. 10/-లు. అర్డినరీ ఏజెంట్లు కావలెను. వివరములకు దిగువ అడ్రసుకు ఇంగ్లీషులో వ్రాయండి. ఆర్. యస్. వాసన్,
72, లింగిచెట్టివీధి, మద్రాసు-1.

అసెంబ్లీ వేసవి సమావేశాన్ని విశాఖపట్నంలో జరిపే ఆలోచన

గుంటూరు కమిషన్ దుకాణాలు బంద్

ఆంధ్రప్రభుత్వ పన్నులపట్ల వర్తకుల అసమ్మతి

గుంటూరు, మార్చి 28: కమీషన్ ఏజెంట్లపైన ఆంధ్రప్రభుత్వం, బహుముఖమైన (మల్టీపాయింట్) పన్ను విధించదలచినందుకు అసమ్మతి సూచకంగా, యిక్కడి 150 మంది కమీషన్ ఏజెంట్లు తమ కమీషన్ దుకాణాలను 26వ తేదీనుంచి మూసివేశారు. 31 తేదీ దాకా దుకాణాలు బందు చేసేవుంటవి.

ఈ దుకాణాలు మూసివేయడం వల్ల, రోజూ 5000000/- రూ.ల కిమ్ముతువర్తక వ్యాపారమంతా స్థంభించిపోయింది. వ్యాపారస్థులు చాలాయిబ్బందికి లోనవుతున్నారు. ఎగుమతులన్నీ ఆగిపోయినవి.

క్రికెంబాత్రి కమీషన్ ఏజెంట్లు గాంధీపార్కు బహిరంగసభలో శ్రీ ఎన్. జి. రంగాగారిని కలుసుకొని ప్రభుత్వం విధించదలచిన పన్నుపట్లతమ అసమ్మతిని తెలుపుతూ ఒక విజ్ఞాపన సమర్పించారు. ప్రభుత్వం చట్టంలోని 8వ సెక్షన్ రద్దుచేయకుండా, ఏజెంట్లపై బహుముఖమైన పన్ను విధించకుండా చూడండి, అని ఆవిజ్ఞప్తిలో రంగాగారిని అర్థించారు. బహుముఖమైన పన్నుకు బదులు ఏకముఖమైన (సింగిల్ పాయింటు) పన్ను విధించాలని గూడా ఆవిజ్ఞప్తిలో సూచించారు.

గ్రీసులో బ్రిటిష్ వ్యతిరేక ప్రదర్శనలు

ఏథెన్స్, మార్చి 26: గ్రీసులో సైప్రస్‌ను కలపాలని కోరుతూ 8వేల మంది గ్రీకు విద్యార్థులు నేడు కాన్‌స్టాంటినోపుల్‌లోని బ్రిటిషు కౌన్సిల్ కార్యాలయం ఎదట ప్రదర్శనలు జరిపారు. వారికీ పోలీసులకు సంఘర్షణ జరిగి కొందరు గాయపడ్డారు.

ఏప్రిల్‌లో మరొక హైడ్రోజన్ బాంబుపరీక్ష

—అమెరికా నిర్ణయం

న్యూయార్క్, మార్చి 27: అమెరికా ఏప్రిల్ నెల మధ్యలో మరొక హైడ్రోజన్ బాంబును పేల్చి పరీక్షిస్తుందని అమెరికన్ కాంగ్రెస్ అణుశక్తి వ్యవహారాల కమిటీ సభ్యుడు జేమ్స్ వాన్ జాంటన్ నేడిక్కడ వెల్లడించారు.

తన నియోజక వర్గంలో వారికి ఒక లేఖలో ఈయన వెల్లడించిన అంశాలను పట్టి రెండో బాంబు మొదటిదానికన్నా పెద్దదిగా వుంటుందనీ, ఏప్రిల్ 19, 22 తేదీల మధ్యలో ఆ పరీక్ష జరుగుతుందనీ తెలుస్తున్నది.

అమెరికాకు జపాన్ ప్రభుత్వ అభినందన

జపాన్ చేపలవాకపు కర్యూమారూ అమెరికన్ హైడ్రోజన్ బాంబులవల్ల అణుశక్తి ప్రమాదానికి గురియయిందనీ, పరీక్షకోసం విడిచిపెట్టిన ప్రదేశానికి దగ్గరలో ఆ సంఘటన జరిగిందనీ, దానికి బాధ్యత అమెరికాదేననీ జపాన్ ప్రభుత్వం నేడొక అధికారిక నివేదికను టోక్యోలోని అమెరికన్ రాయబారికి అందజేసింది.

పేలుడుకుముందుగా నిషిద్ధప్రాంతంపైన అమెరికన్ హెచ్చరిక విమానాలు తిరిగినట్లు అమెరికన్ అధికారులు చెపుతున్నప్పటికీ, ఫుకుర్యూమారూలో వాళ్లకు మాత్రం ఆ విమానాలేమీ కనిపించలేదని అని నివేదిక తెలియజేసింది.

ఆ నివేదికలో మార్చి 1 నాటి ప్రమాదం ఈవిధంగా వర్ణించబడ్డది.

పేలుడు జరిగిన వెంటనే జపానీ జాలర్లు మొదట ఒక ఎర్రటి వెలుగును చూశారు. ఆ తరవాత ఒక పసుపుపచ్చ [illegible] ఎర్రదిగా [illegible] ఒక పెద్ద [illegible] ఏర్పడింది. [illegible] తరవాత [illegible] కనిపించింది. [illegible] నిప్పుడ్డవి. మూడుగంటల తరవాత బూడిదపడటం మొదలయింది. అప్పుడా జాలర్లకు మొదట కొద్దిగా తలనొప్పి ప్రారంభమైంది. డోకువచ్చేట్లుగా తోచింది. రెండు మూడు రోజులతరవాత చేతులమీదా, ముఖంమీదా కాలినగాయాలుపడ్డవి."

పేలుడు అదుపు తప్పిపోవట

"హైడ్రోజన్ బాంబుల పేలుడు మానవుడి అదుపు తప్పిపోవని చెప్పవలసివుంటుంది. హైడ్రోజన్ బాంబు పేలుడువల్ల భూమికానీ, సముద్రంకానీ, వాయువుకానీ అంటుకుని మండిపోయే అవకాశం లేదు. వెనక పేల్చిన బాంబులకన్నా ఎక్కువదామాషా శక్తి ఈ కొత్త బాంబువల్ల విడుదల అయివుంటుంది. అంతేకాని అందులో వున్న పదార్థానికి మించినశక్తిని ఏ బాంబు విడుదల చేయలేదు" అని ప్రముఖ అణుశాస్త్రజ్ఞుడూ, కెంబ్రిడ్జి యూనివర్సిటి ప్రొఫెసరూ అయిన ప్రొ॥ ఆటోఫ్రిష్ నిన్నరాత్రి బి. బి. సి. రేడియోలో మాట్లాడుతూ వివరించారు.

మద్యనిషేధంపై చర్చకు ఏప్రిల్ 9-న ఆంధ్రకాంగ్రెస్ సర్వసభ్యసభ

నెల్లూరు, మార్చి 27: మద్యనిషేధ సమస్యను చర్చించడానికి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశం ఏప్రిల్ 9వ తేదీన విజయవాడలో జరుగుతుందని, అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రకటిస్తున్నారు.

వారి ప్రకటనలో యిలా ఉన్నది: "అఖిలభారత కాంగ్రెసు కార్యవర్గంవారు, ముఖ్యంగా మద్యనిషేధ సమస్యను చర్చించడానికి, ఏప్రిల్ 4,5 తేదీలలో సమావేశమౌతున్నారు. శ్రీ నీలం సంజీవరెడ్డిగారు, ఆ సమావేశానికి హాజరయ్యేందుకు, ఏప్రిల్ 2వ తేదీన బయలుదేరి వెడతారు. ఆయా రాష్ట్రాలలో, నీరా, బెల్లం సంఘాలు ఎలా పనిచేస్తున్నదీ, ముఖ్యమంత్రులతో, శ్రీ సంజీవరెడ్డిగారు చర్చించే వీలున్నది. కాబట్టి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశాన్ని ఏప్రిల్ 9వ తేదీన విజయవాడలో ఏర్పాటు చేస్తున్నాను. ఆ సమావేశంలో, మద్యనిషేధ సమస్యపై అఖిలభారత కాంగ్రెసు కార్యవర్గం వారి నిర్ణయాన్ని చర్చించి అమోదం పొందడం జరుగుతుంది."

ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ప్రభుత్వపక్ష సభ్యుల చర్చలలో ప్రసక్తి

ప్రతిపక్షంతో స్పీకర్ చర్చించినమీద ట

ఒక నిర్ణయం జరిగే అవకాశం

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

కర్నూలు, మార్చి 28: ఆంధ్ర ప్రభుత్వ ప్రధాన కార్యాలయాలనూ, ఆంధ్ర శాసనసభనూ వేసవినెలల్లో విశాఖపట్టణంలో ఏర్పాటుచేస్తే బాగుంటుందని ఈ వేళ ముఖ్యమంత్రి ప్రకాశంపంతులుగారి నివాసంలో జరిగిన ప్రభుత్వ పార్టీల శాసనసభ్యులు కొంతవరకు అభిప్రాయపడ్డారు.

సాధ్యమయితే, వచ్చే శాసనసభ సమావేశం విశాఖపట్టణంలో ఏర్పాటుచేయబడవచ్చు. లయితే ప్రతిపక్షాల నాయకులతో సంప్రదించి స్పీకరు ఈ సమస్యపట్ల అవలంబించే వైఖరిమీద ఈ నిర్ణయం ఆధారపడివుంటుంది.

ప్రస్తుతం ప్రజాసోషలిస్టుపార్టికి ఈ సూచన ఆమోదయోగ్యంగానే ఉన్నది.

అయితే, ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలరు ఏర్పాటుచేసే సౌకర్యాలమీద ఈ నిర్ణయం అమలులోకి రావడం ఆధారపడి ఉంటుంది. తన భవనాలను, విద్యార్థి వసతి గృహాలను ప్రభుత్వానికి ఇవ్వడానికి ఆంధ్రవిశ్వవిద్యాలయం అంగీకరించితే ప్రభుత్వ ప్రధాన కార్యాలయాలనూ, శాసనసభనూ వేసవినెలల్లో విశాఖపట్టణానికి మార్చడం ఆంధ్ర ప్రభుత్వానికి సులభం కాగలదు.

ఏటేట మార్చి, ఏప్రిల్, మే జూన్ నెలల్లో ఆంధ్రరాష్ట్ర శాసనసభ సమావేశం వాల్తేరులో జరపడానికి తగుయేర్పాట్లు చేయవలసిందిగా ప్రభుత్వానికి సిఫార్సు చేసే ఒక తీర్మానాన్ని అధికారి కార్యక్రమ పరిశీలనకు కేటాయించబడిన రోజులలో ఒకనాడు అసెంబ్లీలో ప్రతిపాదించాలని శాసనసభా కృషికర్ పార్టీ సభ్యులు అనుకుంటున్నారు.

శాసనసభా పార్టీల నాయకుల గౌరవార్థం అసెంబ్లీ ఛీఫ్ విప్ పి.రంగారెడ్డిగారు విందు ఏర్పాటు చేశారు. ఆ విందు తిరువాతి జరిగిన ఇష్టాగోష్ఠి సమావేశములలో శాసనసభా వేసవి సమావేశం వాల్తేరులో ఏర్పాటు చేసే విషయం చర్చకు వచ్చింది.

తీర్మానప్రతిపాదన ప్రయత్నం

కర్నూలు, మార్చి 28: వేసవిలో శాసనసభా సమావేశాన్ని వాల్తేరులో చెయ్యమని ఆంధ్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ ప్రజాసోషలిస్టుపార్టీ తరఫున శాసనసభ్యుడు కె. వి. పద్మనాభరాజుగారు అసెంబ్లీలో ఒక తీర్మానం ప్రతిపాదించాలనుకుంటున్నారు.

'మంత్రివర్గ' పార్టీ

కర్నూలు, మార్చి 28: ప్రభుత్వ పార్టీలన్నింటికీ చెందిన శాసనసభ్యులు ఈ వేళ ఉదయం ముఖ్యమంత్రి ప్రకాశంపంతులుగారి ఇంట్లో సమావేశమై మంత్రివర్గ పక్షాన్నొకటి ఏర్పాటు చేయడం సమంజసమని నిర్ణయించారు.

తమలో తాము కనీస కార్యక్రమాన్ని నిర్ణయించుకుంటే మిశ్రమపక్షంగా అందరూ కలిసి పనిచెయ్యడానికి అది చక్కటి ప్రాతిపదిక కాగలదని కొందరు సభ్యులు సూచించారు.

అయితే అటువంటి ఏర్పాటేమీ అవసరంలేనీ, దానికి బదులు తామందరూ అవసరమయినన్నిసార్లు సమావేశమై ప్రతిసమస్యనూ చర్చించి ఎక్కువమంది సభ్యుల అభిప్రాయాలు ఆధారంగా తగిన నిర్ణయాలు చేసుకోవచ్చునని ముఖ్యమంత్రి సమావేశంలో అన్నట్లు తెలుస్తున్నది.

ఈ కొత్తపార్టీ నియమావళిని రూపొందించి పేరుకూడా సూచించడానికిగాను శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, ఎన్. వెంకటసుబ్బారెడ్డి, మల్లు సుబ్బారెడ్డి, కె. వరదాచారి, రోక్కం శ్రీనివాసం దొరగారలు సభ్యులుగా ఈ సమావేశంలో ఒక సంఘాన్ని నియమించారు.

అసెంబ్లీ సమావేశం

కర్నూలు, మార్చి 28: ప్రస్తుతం జరుగుతున్న ఆంధ్ర శాసన సభా సమావేశం రేపటితో పూర్తిఅవుతుందని తెలుస్తున్నది. తిరిగి ఏప్రిల్ నెలచివరిలో అసెంబ్లీ సమావేశం జరిగే అవకాశం కనిపిస్తున్నది. ఈ సమావేశంలో ప్రవేశపెట్టాలని ఉద్దేశించిన బిల్లులను ప్రభుత్వం ఇప్పుడు జరుగుతున్న ఆంధ్ర శాసన సభా సమావేశంలో ప్రతిపాదించకపోవచ్చు.

ఆంధ్రశాసనసభా సమావేశం ఏప్రిల్ నెల ఆఖరులో విశాఖపట్టణంలో ఏర్పాటు చెయ్యాలనే నిర్ణయం అమలులోకివస్తే అక్కడి విశ్వవిద్యాలయం ఆవరణలో శాసనసభా సమావేశం జరగవచ్చు.

విశాఖపట్నంలో రేడియో స్టేషన్

కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్ర ప్రభుత్వ అభ్యర్థన

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, మార్చి 28: కర్నూలులోనే గాకుండా విశాఖపట్నంలో గూడా రేడియో స్టేషన్ యేర్పాటు చేయాలని ఆంధ్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని అర్థించినట్లు తెలియవచ్చింది.

మంత్రులకు కర్నూలు నుండి ప్రయాణ సౌకర్యాలు మాత్రమే కావాలని ఉపముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు వివరించినట్లు ఇటవల పత్రికలలో వెలువడినప్పటికీ, కర్నూలులోనూ, విశాఖపట్నంలోనూ అందుకు కావలసినపూర్తి రేడియో స్టేషన్ లేకపోగా స్టూడియోలు కూడాని తెలుస్తున్నది.

బ్రాడ్ కాస్టింగ్ స్టూడియో ఉంటే ఉండివలసిన సిబ్బంది అంతా వుంటుందిగాబట్టి, అందువల అవి స్టూడియోలు గాకుండా పూర్తి రేడియో స్టేషన్ లే ఉంటే బాగుంటుందని ఆంధ్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈజిప్టులో తిరిగి రాజకీయ కల్లోలం: ప్రెసిడెంటు నజీబ్‌తో నజీర్ విభేదాలు

స్టేట్స్ కౌన్సిల్ రాష్ట్రపతి నామినేషన్లు

న్యూఢిల్లీ, మార్చి 27: రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ రాజ్యసభకు 1954 ఏప్రిల్ 2వ తేదీనుండి సభ్యులుగా కిందివారిని నామినేట్ చేసినట్లు ప్రభుత్వ న్యాయశాఖవారు ఇవాళ ప్రకటించారు.

కొత్త సభ్యులపేర్లు: 1. సత్యేంద్ర నాథ్ బోస్, 2. మోటూరి సత్యనారాయణ, పృథ్వీరాజ్ కపూర్, 4. ప్రొఫెసర్ అర్దశీర్ తలాటియా.

ఇప్పటి నామినేటెడ్ సభ్యుల సభ్యత్వం 1954 ఏప్రిల్ 2వ తేదీతో ముగిసిపోగానే వారు ఆస్థానాలు ఖాళీ చేస్తారు.

ఉభయులమధ్య సాదీ అరేబియా రాజు రాజీ ప్రయత్నం

ప్రదర్శనలలో కొందరికి గాయాలు

కైరో, మార్చి 28: ఈజిప్టులో ప్రెసిడెంటు నజీబ్‌కు, డిప్యూటీప్రధాని కర్నల్ నజీర్‌కుమధ్య రేగుతున్నతగాదాను, విభేదాలను సర్దుబాటుచేయడానికి అరేబియారాజు సాద్ ప్రయత్నంచేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

ఈజిప్టులో తిరిగి హఠాత్తుగా రాజకీయమైన సంకట పరిస్థితిఏర్పడి, నజీబ్ అనుయాయులు, ఇతరులు ప్రదర్శనలు ప్రారంభంచేయగా, వారికి వీరికి జరిగిన సంఘర్షణలో కొంతమంది గాయపడటంగూడా జరిగింది.

కర్నల్ నజీర్ కార్యదర్శి మేజర్ అబ్దుల్ హకీం ఆమీర్ గతరాత్రి పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, తెలిసిగాని, తెలియకగానీ అధ్యక్షుడు నజీబ్ మాయజ్ కొలువసమస్య పరిష్కారంకోవడం ఇష్టంలేనివారిలో చిరిపోయినట్లు అభివ్యక్తం చేశారు.

ఈ విధంగా ఈ ఇద్దరి నాయకుల మధ్య చెలరేగిన తిగాదావల్ల ఏర్పడిన అతివిచిత్రమైన పరిస్థితిని సర్దుబాటు చేయడానికిగాను అరేబియా రాజు సాద్ గట్టి ఆసక్తిని ప్రకటిస్తున్నారు. నేడు కైరోలో అధ్యక్షుడు నజీబ్‌ను, డిప్యూటి ప్రధాని నజీర్‌ను కలుసుకొన్నారు. ఈ ఇద్దరిని తహీరాప్రాసాదంలో సమావేశపరిచి మధ్యవర్తిత్వం నెరపుతున్నారు. ఈ సమావేశంలో ఈజిప్టు సేనాని మేజర్ జనరల్ అబ్దుల్ హకీం ఆమీర్ గూడా పాల్గొంటున్నారు. సౌదీ అరేబియా రాజు మార్చి 31 దాకా కైరోలో వుండగలరని తెలుస్తున్నది.

నజీబ్ వీటో

ఇది ఇట్లా వుండగా ప్రెసిడెంట్ నజీబ్ నేటి ఉదయం ఒక ప్రకటన చేస్తూ విప్లవ సంఘంలో 2/3 వంతు సభ్యులు రాజ్యాంగ పరిషత్తు సమావేశాన్ని గూర్చిన నిర్ణయాన్ని రద్దు చేయవలసిందని కోరగా, ఆకోర్కెను తాను వీటో చేసానని తెలియజెప్పారు.

ఈలోగా కైరో రేడియో ఈజిప్టులో అప్పుడే రాజకీయపక్షాల అవతరణకు, విప్లవం రద్దుకు విరుద్ధంగా వార్తలను ప్రసారం చేస్తున్నది కైరోలోను, ఆ చుట్టుపట్ల పట్టణాల్లోను పనిచేస్తున్న కార్మికులు, కర్షకులు అంతా రాజధాని కైరోకు చేరుకుని, ప్రదర్శనలు, ఊరేగింపులు జరుపుతూ "లంచగొండి రాజకీయపక్షాలు, అవినీతి రాజకీయ పక్షాలు మాకు వద్దు, విప్లవ వర్తిల్లాలి, నజీర్ వర్తిల్లాలి అంటూ నినాదాలు చేశారు. వఫద్ పార్టీ అనుయాయులు, ముస్లింసోదర సమాజంవారు వీరితో ఘర్షణనుదిగి, కలహాన్ని పెంచారు. సైన్యాలువచ్చి కైరో రేడియో స్టేషన్‌కు చుట్టూ రక్షణ వలయంగా నుంచున్నాయి. అదనపు సైన్యాలు నగరంలో ప్రవేశించాయి. దేశంలో విప్లవసంఘం పరిపాలనను అంతం చేయడానికి నజీబ్ చేస్తున్న ప్రయత్నానికి విరుద్ధంగా ఈ ప్రదర్శనలు ప్రారంభమైనవి. నగరంలో రవాణాకార్మికులు, అలగ్జాండ్రియాలో టెక్సటైలు పనివాళ్లు, సమ్మె ప్రారంభించారు. కొంతమంది రవాణాకార్మికులు నిరాహారదీక్షను గూడా పూనారు. వీరు ఈ వాంఛితాన్ని బలపరుస్తూ అలెగ్జాండ్రియా నుంచి, సూయజ్ నుంచి, పోర్ట్ సయ్యద్ నుంచి, ఇంకా ఇతర నగరాలనుంచి కార్మిక సంఘాలు తంతులు మీద తంతులను పంపిస్తున్నాయి.

తగాదా పెరుగుతోంది

నగరంలో జరిగిన ఈ ప్రదర్శనలలో ఏ వర్గంది పైచేయో చెప్పడం కష్టంగావున్నా, నజీర్ అనుయాయులు చాలా క్రమశిక్షణతోను ఆత్మవిశ్వాసంతోను ఈ తమ ప్రదర్శనలను ఊరేగింపులను కొనసాగించారు: ఈ ప్రదర్శనలతో ఈజిప్టులో ఈ ఇద్దరిమధ్య తగాదా ఎక్కువౌతున్నట్లు కన్పిస్తున్నదిగాని తగ్గుతున్నట్లు

(2వ పేజీ చూడుడు)

'తుంగభద్రప్రాజెక్టుకిందభూమిసత్వరంగా సేద్యంచేయించాలి'

ఫ్రెంచిఇండియా ఉద్యమం

ఎగువకాలువవిషయంలో పట్టుబట్టిన ఆంధ్రప్రభుత్వానికి భారతప్రభుత్వాదేశం

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

కర్నూలు, మార్చి 28: తుంగభద్ర ప్రాజెక్టుకింద భూమిని త్వరగా సాగులోకి తీసుకురావలసిందిగా భారత ప్రభుత్వం ఆంధ్రప్రభుత్వాన్ని కోరింది. తుంగభద్ర దిగువ కాలవకింద భూమిని సాగులోకి తీసుకువచ్చే కార్యక్రమం పదేళ్లలో పూర్తిచెయ్యాలని నిర్ణయించబడినదికనుక ఇప్పుడు ఈ కార్యక్రమం చాలా నెమ్మదిగా అమలుజరుగుతున్నట్లు తెలుస్తున్నది. అయితే ఈ కార్యక్రమాన్ని ఇంతకంటే త్వరగాకూడా పూర్తిచేయవచ్చునని భారతప్రభుత్వంవారు అభిప్రాయపడుతున్నట్లు కనిపిస్తున్నది.

తుంగభద్ర దిగువ కాలవకిందవున్న భూమిని వ్యవసాయానికి ఉపయోగపడేటట్లుచేసే కార్యక్రమంలో ట్రాక్టర్లు, బుల్ డోజర్లను వినియోగించాలని డెవలప్‌మెంట్ శాఖవారు అనుకున్నారు. అయితే, వారికి శక్తివంతమైన యంత్రాలు సప్లయి చేయబడడం లేదని తెలుస్తోంది. వారికి సప్లయి చేయబడిన 17 యంత్రాలలో 12 యంత్రాలు సక్రమ స్థితిలోలేవు. వాటిని బాగుచేయించే సౌకర్యాలు ప్రభుత్వానికి లేవు. ఈ కాలనీ కిందనున్న భూమిలో ఎక్కువభాగం సమంగా లేదు. దీన్ని కొలవడంవల్ల చాలా భాగాన్ని కష్టపడి బాగుచేయించవలసి ఉన్నది. ఈ కార్యక్రమం ప్రకారం యాభై వేల ఎకరాల భూమిని సాగులోకి తీసుకురావాలని ఆంధ్ర ప్రభుత్వం అనుకొంటున్నది.

తుంగభద్ర ఎగువకాలవ నిర్మాణం గురించి ఆంధ్రప్రభుత్వం పట్టుపట్టగా, దిగువకాలవ కింద భూమిని సాగులోకి తీసుకువచ్చే కార్యక్రమం త్వరగా పూర్తిచెయ్యమని ప్లానింగు కమిషన్ నుంచి ఆంధ్ర ప్రభుత్వానికి ఆదేశం వచ్చింది. ఇంతాచెస్తే, ఈ తుంగభద్ర దిగువకాలవ వల్ల మూడు తాలూకాలకు ప్రయోజనం కలుగుతుంది తుంగభద్ర ఎగువ కాలవ వల్లనో అవంతిపురం, కడపజిల్లాలలో లక్షలాది ఎకరాలను సాగుచెయ్యడానికి వీలవుతుంది. ఏప్రిల్ మొదటివారంలో ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు ఢిల్లీ వెళ్లినప్పుడు తుంగభద్ర ఎగువకాలవను నిర్మించవలసిన అవసరాన్ని కేంద్ర ప్రభుత్వం వారి దృష్టికి తెస్తారు కుంటున్నారు. అయితే దిగువకాలవ కింద భూమిని సాగులోకి తీసుకువచ్చే కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రభుత్వం త్వరగా పూర్తిచేయవలసి ఉంటుంది.

స్నేహసంబంధాలకుదెబ్బ

పాకిస్తాన్, అమెరికా సైనిక ఒప్పందంపట్ల కరాచీప్రభుత్వానికిరష్యా హెచ్చరిక

మాస్కో, మార్చి 27: పాకిస్తానులో అమెరికా సైనిక స్థావరాలు ఏర్పరచడానికి తావు ఇచ్చినందుకు, పాకిస్తాన్ ప్రభుత్వానికి రష్యా తీవ్ర అధిక్షేపణ తెలిపినట్లుగా ప్రకటించబడింది. ఈచర్యవల్ల రష్యా పాకిస్తాన్ సంబంధాలు దెబ్బ తినగలవని రష్యా ఈ సందర్భంలో హెచ్చరించింది.

సామ్రాజ్యవాదుల చేతులలో కీలుబొమ్మగావున్న 'సైనిక కూటమి'లో పాకిస్తాన్ చేరడాన్నికూడా రష్యా గర్హించింది.

సోవియట్ విదేశాంగశాఖ ఉపమంత్రి ఈ అధిక్షేపణ తెలిపే లేఖను స్వయంగా మాస్కోలోని పాకిస్తాన్ వ్యవహారాల కార్యదర్శి బి. ఎస్. ఎ. ఖేగ్‌కి అందచేశాడు.

అమెరికాతో పాకిస్తాను యేర్పరచుకుంటున్న సైనిక సంబంధాలపట్ల రష్యా తీవ్ర అధిక్షేపణ తెలుపుతూ లేఖవ్రాయటానికి యిది రెండవసారి. మొదటి లేఖ గత నవంబర్‌లో అందచేయబడింది.

మధ్యప్రాచ్యంలో దురాక్రమణవాదులు యేర్పరచబోయే సైనిక కూటమిలో పాకిస్తాన్ చేరడంపట్ల గత నవంబరులో రష్యా అధిక్షేపణ తెలియచేసింది. గత 15 రోజులలో మొత్తం 4 పర్యాయాలు రష్యా వివిధ దేశాలకు అధిక్షేపణ తెలియచేసింది. కిందటి ఆదివారం నాడు, గ్రీసులో అమెరికన్ స్థావరాలు నెలకొల్పడంకు గ్రీసుకూ, పాశ్చాత్యరాజ్యాలకు అనుకూలంగా ఒక కూటమి లేయడం చేస్తున్నదనే ఆరోపణపై టర్కీకి గత శుక్రవారం (మార్చి 19) వ లేఖలు రష్యా అందచేసింది. మార్చి 18 సుదు వారం నాడు, డచ్ ప్రాంతంలో అమెరికన్ సైనిక స్థావరాలు నెలకొల్పడానికి ప్రయత్నిస్తున్నదని హాలండుకు యింకొక లేఖ వ్రాసింది.

ఆంధ్రపత్రిక

జయ ఉగాది సంచిక

ప్రముఖ రచయితల వ్యాసములు, పద్యములు, త్రివర్ణ చిత్రములు, నాటికలు, మొదలయినవానితో, జయ ఉగాదినాటికి వెలువడుచున్నది తెలుగు కథానికల పోటీలో గెలుపొంది ప్రమంద పోటీకి పంపబడిన నాలుగు కథలూ ఉగాదిరోజుకు పాఠకులకు అందజేస్తున్నాం. జయ సంవత్సర పంచాంగముతో, నవ్వు వెల రూ. 2 లు మాత్రమే.

మీ సమీపమునగల 'ఆంధ్రపత్రిక' ఏజంటువద్దగాని, మాకు వ్రాసిగాని వెంటనే మీ ప్రతి రిజర్వుచేసుకోండి.

పోస్టుద్వారా పంపుటకు ప్యాకింగు, పోస్టేజీలకు. అ. 10 అదనము.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

ప్రభుత్వ నీరా విధానం: శ్రీగోపాలరెడ్డి ప్రశంస

గ్రామ పంచాయతీలు ఈ కార్యక్రమాన్ని అమలుజరుపదగునని అభిప్రాయం

('ఆంధ్రపత్రిక' విలేఖరి)

నెల్లూరు, మార్చి 27: "ఆంధ్ర ప్రభుత్వ 'నీరా విధానం' అమలుజరిపి చూడదగినట్టిది. ఇంతవరకు ప్రభుత్వ మద్యనిషేధ కార్యక్రమాన్ని అమలు జరుపుటలో అధికారులు విఫలమైనే అనధికార ప్రతినిధులైన పంచాయతీదార్లు దాన్ని జయప్రదం చేయగల రేమో చూద్దాం. జయప్రదం చేస్తారని నా నమ్మకం" అని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నేలపాడు గోపాలరెడ్డిగారు ఆంధ్ర ప్రభుత్వ నీరా విధానాన్ని సమర్థిస్తూ ఈ వారం ఒక ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో యిలా ఉన్నది: సర్వోదయ మిత్రులు సూచన పై ఆంధ్ర ప్రభుత్వం 'నీరా' విధానాన్ని అమలు జరుప నిశ్చయించింది. మద్యనిషేధం గట్టిగా అమలుజరపాలనే విషయం లో, సర్వోదయ మిత్రుల నిజాయతీని చిత్తశుద్ధిని ఎవరూ శంకించలేరుగదా. సర్వోదయ మిత్రులు 14 వ తేదీన విజయవాడలో సమావేశమై, ఈ సూచన చేశారు. గీతపనివారలకు పనులు చూపాలని అంటున్న శ్రీ గౌతు లచ్చన్న గారితో గూడా సంప్రదించి, వారు లచ్చన్నగారి ఆమోదంగూడా పొందారు. అమ్ముకోలే, 'నీరా ఉత్పత్తికి సంబంధించిన తమ ప్రతిపాదనను, రాష్ట్రప్రభుత్వ మద్యనిషేధ శాఖామంత్రికి, ఆర్థిక మంత్రికి నివేదించారు. ఆంధ్రమంత్రివర్గం మార్చి 22 న సమావేశమై ఆ ప్రతిపాదనను అంగీకరించింది.

నీరా ఉత్పత్తి చేయుటకు అనుమతి యివ్వడమనేది కొత్తదిగ యేమీ గాదు. తాటిచెట్లు తయారుచేయడం, గ్రామపరిశ్రమలలో ఒకటి. నీరా విని యోగంగూడా, ప్రభుత్వానికిగాని, దేశానికిగాని కొత్తగాదు. లోగడ మద్రాసు శాసనసభ్యులకోసం అసెంబ్లీ హాలు ఎదురుగుండా నీరాదుకాణం ఒకటి యేర్పాటుచేశారు. మద్యనిషేధం గురించి గట్టి పట్టుదల చూపే రాజాజీ రాజగోపాలాచారిగారే ప్రయోగంగా దానికి ప్రారంభోత్సవం చేశారు. నీరా విధానాన్ని సమర్థించడానికి ఉన్న కారణాలలో యిదొకటి అని చెప్పవచ్చు. ఇంతకూ అసలు సమస్య, ప్రభుత్వం యిచ్చిన తలపెట్టిన నీరా విధానంవల్ల, పరిస్థితి అధ్వాన్నమై, మద్య నిషేధం కన్నా కల్లుగీత ప్రమాదం ఉన్నదా అని, 30-6-58 తేదీవాటికి ఆంధ్రజిల్లాలో 674 తాటిచెట్లం ఉత్పత్తిసంఘాలున్నవి. వీటిలో 160 తూర్పు గోదావరిజిల్లాలోనూ 144 పశ్చిమగోదావరి జిల్లాలోనూ ఉన్నవి. ఈసంఘాలన్నింటిలో 42 వేలమంది సభ్యులున్నారు. 1-7-52 నుండి 30-6-58 వరకూ 18000 లైసెన్సులు యివ్వబడినవి. 860 వేల చెట్లనుండి నీరాగీయ నిచ్చారు. ఈ లెక్కలన్నీ రామమూర్తి కమిటీ నివేదికనుండి ఉదహరిస్తున్నాను"

— ఈ సంఘాలను సహకారశాఖవారు నిర్వహిస్తున్న పద్ధతిని రామమూర్తి కమిటీవారు తీవ్రంగా విమర్శించారు. లంచగొండితనం భారీయెత్తున పాకుతున్నదని, మద్యనిషేధం అమలుజరపడానికి బాధ్యతగల అధికారులు తట్టాన్ని ఉల్లంఘించి కల్లు గీయవలసిందిగా గీతపనివాళ్లను ప్రోత్సహించారని రామమూర్తికమిటీవారు విమర్శించారు. ఆ కమిటీవారు అంత తీవ్రంగా గర్హించినప్పుడు ఆ అధికారుల అజాగ్రత్తకు మద్యనిషేధ కార్యక్రమం అమలు జరుపడం వాంఛనీయమా? మద్యనిషేధం అమలులో ఉండాలని వాదించేవారెవరూ, అలాంటి ఉద్యోగుల అధ్వర్యాన ఆ కార్యక్రమం కొనసాగాలని అనరు. పోతే మద్యనిషేధాన్ని అమలు జరుపడానికి మరో మార్గం సర్వోదయ మిత్రులు చెబుతున్నదే. అది ఏమంటే మద్యనిషేధ కార్యక్రమం అమలుజరిపే బాధ్యతి అజ్ఞాయితీపరులైన అంతర్గ్రామాలలో గ్రామస్థులచే ఎన్నుకోబడిన పంచాయతీలకు అప్పగించడమే. ప్రస్తుతం గ్రామముల సభుగాని పంచాయతీగాని మరే అధికారిగాని, మద్యనిషేధ చట్టం ఉల్లంఘించేవారినిశిక్షించడానికి అవకాశంలేదు. ఆ అధికారం వాళ్ళకు లేదు. మొట్టమొదటిసారిగా ఆంధ్ర ప్రభుత్వం మద్యనిషేధాన్ని అమలు జరిపే కార్యక్రమం గ్రామాలలో గ్రామ ప్రజల ప్రతినిధులకు అప్పగిస్తోంది. పంచాయతీదారులు తమ గ్రామాల శాంతి తాము చూచుకొంటారని ఆశ్రమంగా తమ గ్రామంలో కల్లు పారాయి తయారు కాకుండా చేస్తారని మనం సహజంగా భావించవచ్చు. లైసెన్సులద్వారా వచ్చేడబ్బు పంచాయితీలకు యివ్వవచ్చు. ఆడబ్బుతో వారు గ్రామ కాంక్రీటైజేషన్ యేర్పాటు చేసుకోవచ్చు.

అవసరమైన కట్టుబాట్లు, అధికారాలు పై అధికారులకు అప్పీలు చేసుకొనే అవకాశంఉంటే అక్రమంగా పారాకల్లు తయారుచేయడం అమ్మడం పంచాయతీలే బాగా అరికట్టగలవని నేను మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను. మద్యనిషేధంలో [illegible]

జనం తెలియకుండా, తెగిసంతి సబ్బంది లేకుండా ప్రస్తుతం మద్య నిషేధ కార్యక్రమాన్ని అమలుజరిపే, అధికారులకన్నా పంచాయతీలే యీ కార్యక్రమాన్ని బాగా అమలు జరుపగలవు.

ఉదాహరణకు, నెల్లూరు ఉత్తర సర్కిల్‌లో 37 తాటిచెట్లం సొసైటీలు ఉన్నవి. యివి రోజు వేల చెదరపు పైన్ఫిక్షన్ స్ట్రింగులో 8 తాలూకాలలో ఉన్నవి. వీటి నన్నింటిని తనిఖీ చేయడానికి ఒక్క ఇన్‌స్పెక్టరు మాత్రమే ఉన్నాడు. ఒక్క ఇన్‌స్పెక్టరు మద్యనిషేధ చట్ట ఉల్లంఘన నేరాలు కనిపెట్టడం అసాధ్యం. పంచాయతీ పరిపాలనలో యీ సంఘాలు సరాసరి పంచాయతీ అజ్ఞాయితీక్రింద పని చేస్తాయి. నీరా లైసెన్సులు పుచ్చుకొన్నవారు, ఋతువును కొంతవరకు పరిమాణంవరకే నీరా అమ్మాలని కోటా నిర్ణయించి మిగతా నీరాను చెల్లంగా తయారుచేయాలని చెప్పవచ్చు. నిర్ణీతమైన పరిమాణాల లైసెన్సులు నీరాను చెల్లమునకు కిలిపి యివ్వవచ్చు.

ఈ కొత్తవిధానం అమలు జరిపి చూడదగినది. అధికారులు మద్యనిషేధం అమలు జరుపుటలో విఫలమైతే, అనధికారులద్వారా అది జయప్రదమవుతుందేమో చూద్దాం. కొన్ని నెలలైన తరువాతి పరిస్థితి పాకల్యంగా పరిశీలించవచ్చు.

ఈ విషయంలో ఏవ్యక్తి నిజాయితీని శంకించవలసిన కారణం నాకు కన్పించటంలేదు. మధ్య ప్రదేశ్‌లో మద్యనిషేధం కార్యక్రమం ఎలా అమలు జరుగుతున్నదో తెలిసిన ఆచార్యబన్సాలీ గారు ఆంధ్రప్రభుత్వ మద్యనిషేధ విధానం, గాంధేయ సిద్ధాంతాలకు, సర్వోదయ సిద్ధాంతాలకు అనుసరణగా నున్నదని అన్నారు.

నీరావిధానంవల్ల చట్ట ఉల్లంఘన భారీగా జరుగుతుందనే భయానికి ఆధారంలేదనీ నా అభిప్రాయం. ప్రజలచే ఎన్నికైన పంచాయతీ ప్రతినిధులుఎడ నమ్మకం ఉంచుదాం.

ప్రభుత్వ నీరావిధానం గురించి ముఖ్యమంత్రి నన్ను అడిగినప్పుడు, మద్యనిషేధం విషయంలో గట్టిపట్టుదల చూపే సర్వోదయ మిత్రులే ఈనూతన చేష్టకుగాబట్టే నాకేమో అభ్యంతరం ఉండనక్కర లేదని నేను జవాబు చెప్పాను.

ప్రభుత్వ నీరావిధానం మద్యనిషేధాన్ని గట్టిగా అమలుజరపడానికి ఆడ్డు వస్తుందని అనుకోను. మద్యనిషేధాన్ని ముఖ్యంగా ఈ నీరావిధానాన్ని అమలు జరపడంలో, గ్రామాలలో, కాంగ్రెసుకు ప్రభుత్వానికి మధ్య ఇతోధిక సహకారం ఉంటుందని నేను అనుకొంటున్నాను.

ఏవిధానాన్ని అధికారులు అమలు జరుపలేక పోయారో ఆ విధానాన్ని అనధికారులు జయప్రదంగా నిర్వహించారని రుజువుచేద్దాం" అని గోపాలరెడ్డిగారన్నారు.

చైనా పట్ల ఆసియా రాజ్యాలవైఖరి

కామన్వెల్తు సమావేశంలో ప్రతినిధుల స్పష్టీకరణ

లాహోర్, మార్చి 27: నవ చైనా మీదకానీ, కమ్యూనిజం మీదకానీ పశ్చిమ రాజ్యాలతో కలిసికట్టిగట్టటానికి కామన్వెల్తు సమావేశంలో పాల్గొంటున్న ఆసియా ప్రతినిధులం తాదాపుగా నిరాకరించారు. ఇదే పూర్తి అయిన ఈసమావేశంవల్ల ఆసియా ప్రతినిధులందరికీ బ్రిటన్ కూడా అమెరికా సంబంధంవల్ల కమ్యూనిస్టు విద్వేషం పెరిగిపోతున్నదనే అభిప్రాయం యేర్పడ్డది.

కమ్యూనిజంమీద కత్తిగట్టటానికి సైనికకూటమి యేర్పాటు చేద్దామని పశ్చిమరాజ్యవర్గం ప్రతినిధులు (బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజీలండు, కెనడా) అనేకపార్లు ఈసమావేశంలో నొక్కిచెప్పారట. ఇటువంటి కూటములు నిరుపయోగాలని భారత ప్రతినిధులు నొక్కి చెప్పారని తెలుస్తున్నది. వీటివల్ల ఆసియాలో అంతర్తగణ మరింత కష్టమవుతుందనీ, ఆసియా రాజ్యాలేవీ యుద్ధాన్ని కోరే స్థితిలో లేవనీవారు స్పష్టపరిచారు.

చర్చ సందర్భంలో పాక్ ప్రతినిధి ఒకరు కాశ్మీర్‌లో భారతి బలాలు ఉనికి సైతికంగా సమంజసం కాదని అనేకపార్లు ఆరోపించినటూ, పశ్చిమ ప్రతినిధులు దాని పట పాలుధూతి వెల్లడించారనీ తెలిసింది.

రాకపోకలు

కర్నూలు, మార్చి 28: కోయంబత్తూరులో జరుగనున్న ప్రజా సోషలిస్టు పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొనడానికిగాను ప్రజాసోషలిస్టు పార్టీ నాయకుడు పి. వి. జి. రాజు గారు ఇక్కడినుంచి నిన్న కోయం [illegible]

మంగినపూడి హరిజనులపై దొమ్మీ

ఒకని మరణం మరొకనికి ప్రమాదస్థితి

మచిలీపట్నం, మార్చి 27: ఇక్కడికి 8 మైళ్లదూరంలో ఉన్న మంగినపూడి గ్రామంలో కాపులకు హరిజనులకు, 24 వ తేదీన పెద్ద కొట్లాట జరిగినది. అందులో పాగోలు ప్రకాశం అను కాపునులస్థుడు మరణించాడు. గుంజేపూడి వెంకయ్య అను హరిజనుడు ఆస్పత్రిలో ప్రమాదస్థితిలో ఉన్నాడు.

ప్రభుత్వ బంజరుభూములను ఆక్రమించుకొని సాగు చేసుకొంటున్న హరిజనులు కాపులపై పిటిషన్‌లు పెట్టుకోగా, దానిపై జిల్లాకలెక్టరు కాపులపై 144 సెక్షన్ జారీ చేశారట. 24 వ తేదీన 200 మంది కాపులు హరిజన ఇండ్లపై దొమ్మీ చేసినట్లు తత్ఫలితంగా 50 మంది హరిజనులకు 200 మంది కాపులకు కొట్లాట సంభవించినట్లు తెలిసింది.

బందరు డిప్యూటి పోలీసు సూపరింటెండెంటు వాడభూషణంగారు నిన్న హరిజనవాడ గ్రామం వెళ్లారు. ఇంతవరకూ అరెస్టులేమీ జరుగలేదు.

(స్వ. వి.)

పాక్-అమెరికన్ ఒప్పందం

కరాచీ, మార్చి 26: నిన్న పాకిస్తాన్ పార్లమెంటులో కాంగ్రెసు సభ్యుడు బి. సి. దత్తా పాక్-అమెరికన్ ఒప్పందం పనికిరాదంటూ ప్రతిపాదించిన తీర్మానం నేడు ఓడింపబడ్డది.

ఈ తీర్మానంపై నేడు ప్రధాని మహమ్మద్ అలీ మాట్లాడుతూ ఇదివరకు చెకోస్లొవేకియా చెప్పినట్లే పాకిస్తానులో విదేశీసేనలకు తావిచ్చే ప్రసక్తిగానీ, పరదేశాలకు స్థావరాలనుఇచ్చే ప్రసక్తియంగానీ ఎంతమాత్రమూ లేవన్నారు ఈ పరోయంలో పాకిస్తాన్ రక్షణ, ఆర్థిక ప్రయోజనాలను పెంపొందించటానికే తోడ్పడుతుందని అన్నారు.

చర్చలో ప్రతికూలపక్ష సభ్యులు ఈ సైనిక సహాయంవల్ల పాకిస్తాన్ అమెరికాకు బానిసగా తయారు కాగలదనీ, పాకిస్తాన్‌ను యుద్ధరంగంగా మార్చివేస్తుందనీ విమర్శించారు.

తాతా ఉక్కు డిఫర్డ్ షేర్లు రద్దు

బొంబాయి, మార్చి 26: ప్రపంచంలోని ప్రముఖ పారిశ్రామిక కంపెనీ షేర్లలో ఒకటయిన తాతా స్టీల్ కంపెనీ డిఫర్డుషేర్లు నేడు రద్దుఅయినవి. ఈ 80 రూపాయలషేరు ఒక్క డివిడెండ్లు రూపంలో నే 3 వేల రూపాయలను సాంతిదార్లకు సంపాదించింది.

ఒక్క డిఫర్డ్ షేరుకు 12 సాధారణ షేర్లు ఇవ్వబడతాయి. సాధారణ షేరు విలువ 75 రూపాయలు. ఒక్క డిఫర్డ్ షేరుకు 6 సాధారణషేర్లు సమానమని ప్రభుత్వం నియమించిన మధ్యవర్తి పటేల్వాడ్ నిర్ణయించారు. కంపెనీవారు బోనసుకింద మరి 6 షేర్లను ఇచ్చారు.

ఉద్యోగవార్తలు

అసిస్టెంటు ఇంజనీరు శిష్టరామకృష్ణరావు, ఎ. వి. రాఘవరాజు, పి. తోయాజీరావుగార్లు కృష్ణా బ్యారేజి ప్రాజెక్టు డివిజన్‌కు నియమింపబడినారు.

శ్రీ ఎస్. పి. పతూర్ గారు సెలవు పూర్తికాగానే ఆనంతపురం జిల్లా అఫీషియేటింగ్ డి. యస్. పి. గా వుంటారు. అచట పనిచేస్తున్న వి. వెంకటేశ్వరరావుగారు కర్నూలు అర్బన్ జిల్లాకు మార్చబడినారు.

విశాఖపార్ట్ అఫీషియేటింగు డి. యస్. పి. రామచంద్రరావుగారు విజయవాడ రైల్వే పోలీసు జిల్లా అఫీషియేటింగు డి. యస్. పి. గా పనిచేస్తారు. శ్రీ ధనరాజు నాయుడు గారికి శెలవుమంజూరైంది.

శ్రీ యస్. వేణుగోపాలరావు ఐ. పి. యస్. (అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంటు- తెనాలి) గారు విశాఖపార్ట్ అఫీషియేటింగు డి. యస్. పి. గా వుంటారు. శ్రీ యస్. రామచంద్రరావుగారు విజయవాడ రైల్వే పోలీసు జిల్లాకు మార్చబడినారు.

శ్రీ యం. వి. నారాయణరావు (అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంటు-శ్రీకాకుళం) కృష్ణాజిల్లా అఫీషియేటింగు డి. యస్. పి. గా వుంటారు. శ్రీ రామయ్య పిళ్ళై గారికి శెలవు యివ్వబడింది.

నెల్లూరుజిల్లా అండ్ సెషన్సు జడ్జి యస్. డి. కృష్ణారావుగారికి యీ నెల 22 నుంచి 20 రోజుల శెలవు మంజూరైనది. శెలవు పూర్తికాగానే ఆదే పుద్యోగంలో వుంటారు.

పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల నియామకం

కర్నూలు, మార్చి 26: కృష్ణా జిల్లాలోని వెంట్రప్రగడ, గుంటూరు జిల్లాలోని మోదుమూరు, రెడ్డిపల్లి, అమృతలూరు, మున్నంగి, యింకొల్లు, ఈపూరుపాలెం, యాజలి గ్రామాలకు యిక నుంచి హోల్ టైం పంచాయతీ [illegible]

ఉపాధ్యాయుల సాధకబాధకాలు

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలకు ఏ. ఐ. సి. సి. తాఖీదు

న్యూఢిల్లీ, మార్చి 27: ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలు, జిల్లాకాంగ్రెసు కమిటీలు తమతమ ప్రాంతాలలోని ఉపాధ్యాయుల ఆర్థిక సాంఘిక సాధకబాధకాలను వివరించి తెలుసుకోవాలనీ, వాళ్ళతో సాన్నిహిత్యం ఏర్పరచుకుని, వాళ్ల సమస్యలను రాష్ట్రప్రభుత్వాలకుగాని, స్థానిక సంస్థలకు తెలియచేసి ఇబ్బందులు కొలగించాలనీ, కోరుకూ అఖిల భారత కాంగ్రెసుకమిటీ జనరల్ సెక్రటరీ శ్రీ ఎస్. ఎస్. అగర్వాల్ ఇవాళ సర్క్యులరు జారీచేశారు.

బాలబాలికలను మంచివర్తనులలో, ఋజువర్తనులుగాచేసే సుంచి దిక్కుతోచని అలవరచి రేపటి పౌరులుగా చేసేది ఉపాధ్యాయులేనని జాతి నిర్మాతలైన వారి కష్టాలు తొలగించడం ప్రభుత్వాల విధి అని అందులో పేర్కొనబడింది.

శ్రేయోరాజ్య స్థాపనలో తమకుగల బాధ్యతలను ఉపాధ్యాయులు గ్రహించి తమవిధి నిర్వహించాలని శ్రీ అగర్వాల్ విజ్ఞప్తి చేశారు.

ఉపసంఘాలు నెలకొల్పి వాటిద్వారా ఉపాధ్యాయుల ఇబ్బందులను అఖిల భారత కాంగ్రెసు కమిటీ దృష్టికి తేవాలని శ్రీ అగర్వాల్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలకు సూచించారు.

మద్యనిషేధం పట్ల శాసనసభ్యుల వైఖరి

సంజీవరెడ్డిగారికి అభ్యర్థన

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, మార్చి 28: మద్యనిషేధ విధానంపట ఆంధ్ర శాసన సభ్యుల అభిప్రాయాన్ని అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గం వారికి తెలియచెయ్యవలసిందిగా ఈ వేళ ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంపంతులుగారి, నివాసంలో జరిగిన ప్రభుత్వపార్టీల శాసనసభ్యులసమా వేశంలో ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారిని అభ్యర్థించారు.

(ప్రభుత్వ "నీరా" విధానంపట్ల ఈ సమావేశంలో కొంత చర్చ జరిగింది, అయితే అధికారులూ, ప్రజలలోపలుకుబడిగలవారిలో కొందరూ అవలంబించే నిస్పృహయైవైఖరి కారణంగా విఫలమైన విధానాన్ని యిక ముందు కూడా అమలు జరిపరాదని శాసన సభ్యులలో యెక్కువమంది అనుకొంటున్నట్లు కనిపిస్తున్నది.

ఈశాసనసభ్యులు ఈ వేళ రాత్రి నివాస్యు మంత్రి కోటి రెడ్డిగారి నివాసంలో తిరిగిసమా వేశంకానున్నారు. అక్కడే వారికి విందు కూడా జరుగుతుంది.

పూర్తిగా రద్దుకావాలి

మే 15 నుంచి సత్యాగ్రహం: గీతపనివారి కార్యవర్గ నిర్ణయం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విజయవాడ, మార్చి 28: "నీరా విధానంవల్ల మాజీ గీతపనివారలకు వృత్తి కల్పిస్తున్నామని ఆంధ్ర ప్రభుత్వం అనుకోవడం ఆదరణలో, కల్లుగీతపనివారలను జైళ్లకు పంపడం మినహా వేరేమీ ఉండదు అని భావిస్తూ దీన్ని ప్రతిఘటించుటకు మాజీ గీతపనివారల సంఘం తీర్మానించింది.

ఆంధ్రరాష్ట్ర మాజీ గీతపనివారల సంఘ కార్యాచరణ సంఘం సంఘాధ్యక్షులుగా శ్రీ అంకెం వెంకటపతిగారి అధ్యక్షతన సమావేశమై యీ తీర్మానం చేసింది.

మే 15 తేదీలోగా మద్యనిషేధాన్ని పూర్తిగా రద్దుచేసి, గీతపనివారలకు వారివృత్తిని తిరిగి యివ్వక పోయినట్లయితే, ఆ తేదినుండి, రాష్ట్రవ్యాప్తంగా సత్యాగ్రహం ప్రారంభించుటకు నిర్ణయిస్తూ, అందుకు కార్యక్రమం తయారుచేయడానికి లచ్చన్నగారు అధ్యక్షులుగా, శ్రీ అంకెం వెంకటపతి, ఆర్. అయ్యన్నగౌడగారలు సభ్యులుగా ఒక ఉపసంఘాన్ని నియమించారు.

రాజేశ్వరరావుగారి ప్రకటన

కర్నూలు, మార్చి 28: మద్యనిషేధ సమస్యపట్ల కాంగ్రెసు పార్టీతరఫున అభిప్రాయ భేధాలేమీ లేవని వివరించుతూ శాసన సభ్యుడు ఎమ్. రాజేశ్వరరావుగారొక ప్రకటన చేశారు ఆ ప్రకటనలో ఇలా ఉన్నది:

"ఎక్సయిజు డిమాండుమీద శాసన సభలో వోటింగు జరిగినప్పుడు ఈనెల 26 వ శాసనసభ నుంచి ఎందుకు గైర్ హాజరయినదీ వివరించవలసిందిగా ఈ వేళ ఇక్కడ జరిగిన అసెంబ్లీ కాంగ్రెసు పార్టీనన్ను కోరింది. అని వార్యమైన అత్యవసరమైన పనిమీద నే నేను ఆనాడు కర్నూలు వదలి వెళ్ళవలసివచ్చింది గానివిపార్టీప్రాత్సాహంవల్లా నేను అవిధంగా అసెంబ్లీనుంచి గైర్ హాజరుకాలేదు. ఆనాడు శాసన సభా సమావేశానికి నేను హాజరుకాక పోయినందువల కలిగిన కొన్ని అపోహలు తొలగించడానికే ఈప్రకటన చేస్తున్నాను"

భీమవరం రెవిన్యూ డివిజన్ రద్దు

కర్నూలు, మార్చి 28: 1954 ఏప్రిల్ మొదటి తేదీనుంచీ పశ్చిమగోదావరి జిల్లా భీమవరం రెవిన్యూ డివిజన్‌ను రద్దుచేస్తూ ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువులిచ్చింది. ఆజిల్లాలోని తాలూకాలను ఈకింది విధంగా మిగిలిన రెవిన్యూ డివిజన్లకు కేటాయించాలని కూడా ఆఉత్తరువులో ఉన్నది.

ఏలూరు, చింతలపూడి, తాడేపల్లిగూడెం తాలూకాలను ఏలూరు రెవిన్యూడివిజనులో చేర్చాలి. ఏలూరు ఆ డివిజనుకు ప్రధానకేంద్రం. కొవ్వూరు పోలవరం, తణుకు తాలూకాలను కొవ్వూరు రెవిన్యూ డివిజనులో చేర్చాలి కొవ్వూరు ప్రధానకేంద్రం నరసాపురం, భీమవరం తాలూకాలను నరసాపురం రెవిన్యూ డివిజనులో చేర్చాలి. ఆరెవిన్యూ డివిజనుకు నరసాపురం ప్రధాన కేంద్రం.

హైద్రాబాదుకోర్టులలో ప్రాంతీయ భాషలు

ప్రభుత్వ వివరణ

సికింద్రాబాదు, మార్చి 27: కోర్టులలో సాక్ష్యం నమోదు చేసుకునేభాషలు ప్రాంతీయభాషలుగా వుండాలని హైదరాబాదు ప్రభుత్వం నిర్ణయించినట్లు జోంబాళ రమేశ్ చేసినప్రకటన తెలుపుతున్నది

కొన్ని ప్రాంతాలలో, ముఖ్యంగా రెండు భాషాప్రాంతాల సరిహద్దునవున్న ప్రదేశాలలో రెండు భాషలు వాడుకలో వుండటంవల్ల ఆ ప్రాంతాలలో గత జనాభాలెక్కల ననుసరించి 100 కి 20 మంది లేదాఅంతకంటె యెక్కువమంది మాట్లాడే భాషను అత్యధికి సంఖ్యాకులు మాట్లాడేభాషను ప్రత్యామ్నాయంగా ఉపయోగించాలని ప్రకటన తెలుపుతున్నది

కోర్టు తీర్పులు ఇంగ్లీషులో వుంటవి.

హైద్రాబాద్ డిప్యూటి మంత్రులు

శాసన సభ్యత్వానికి అనర్హులని కోర్టులో పిటిషన్

హైదరాబాదు, మార్చి 27: డిప్యుటిమంత్రిత్వము ప్రభుత్వోద్యోగ మవడంవల్లనూ, భారత రాజ్యాంగ విధానం 19 (1) (ఏ) సూత్రము నమోదు చేసి వారు ఎసెంబ్లీ సభ్యత్వానికి అనర్హులవడం వల్లనూ, వారి అనర్హతతో లగించడానికి రాష్ట్రీయ శాసనసభ చట్టం చేయకపోవడం వల్లనూ రాజ్యాంగ విధానం 226 సూత్రము నమోదు చేసి వారంటు జారీ చేయాలని కోరుతూ ప్రతిపక్షవర్గ నాయకుడయిన శ్రీ దేశపాండే, శాసనసభ్యుడు శ్రీ వెంకట్రావు ఇంకా యిద్దరు ఈ వేళ హైకోర్టులో దరఖాస్తు దాఖలు చేశారు.

ఈ డిప్యూటి మంత్రులు శాసనసభలో కూర్చుని, వోట్లు చేయ వీలులేదని దరఖాస్తుదార్లు వాదిస్తున్నారు. హైదరాబాదు మంత్రుల జీతాల సవరణ ఆర్డినెన్సు హైదరాబాదు మంత్రుల జీతాల సవరణ చట్టము కొట్టవలసనీ, ఒక్క హనుమంతి రావుగారు తప్ప తక్కిన డిప్యుటిమంత్రులు వందరిని శాసన సభ్యత్వానికి అనర్హులనుగా చేయాలని దరఖాస్తుదార్లు కోరుతున్నారు. ఈ కారణాల చేత ఈ 7 గురు డిప్యూటీ మంత్రుల స్థానాలూ ఖాళీ అయినవని సభలో కూర్చునే అధికారం వారికి లేదని దరఖాస్తుదార్లు వాదిస్తున్నారు.

మంత్రుల జీతాల సవరణ ఆర్డినెన్సును జారీ చేసిన తరువాత ప్రమాణం స్వీకరించిన హనుమంతిరావుగారు మినహా తక్కిన 7 గురు డిప్యూటీమంత్రులను ప్రతివాదులుగా చేశారు. ఈ 7 గురు డిప్యూటీ మంత్రిత్వంస్వీకరించిన నాటినుండి శాసనసభలో వారి స్థానాలు ఖాళీ అయినవని ఆ ఖాళీలను భర్తీ చేసే అధికారం ఎలెక్షన్ కమిషనుకు సంక్రమించినదనీ, అయినప్పటికీ మంత్రులుఅక్రమంగా శాసన సభలో కూర్చుంటున్నారని దరఖాస్తుదార్లు చెప్పుతున్నారు.

ఈ దరఖాస్తు 29 వ తేదీన విచారణకు వస్తుంది.

ఈజిప్టులో తిరిగి రాజకీయ కల్లోలం

(1వ పేజి తరువాయి)

కన్పించడం లేదు నిన్న రాజీనామా చేసిన విప్లవ సంఘం ప్రభుత్వంలోని పౌరమంత్రులు నేడు రాజీనామాలను ఉపసంహరించుకొని ఇవ్వాళ్ళవీరితో గూడా మంత్రి మండలి సమావేశం కాబోతున్నది. అయితే ఈజిప్టు భవిష్యత్తు ఎల్లా తేలుతుందో చెప్పడం కష్టంగా వుంది. రేపు ఏమి జరుగుతుందో ఊహించడానికి గూడా కష్టంగా వున్నది అని విప్లవ సంఘం తాలూకు సభ్యుడు ఒకడు అంటున్నాడు.

అరబ్‌రాజ్యాల విజృంభణ

వాషింగ్టన్, మార్చి 25: "ఇజ్రాయేలుపట్ల అరబ్ రాజ్యాల విజృంభణ హద్దుమీరుతున్నదనీ, ఉద్దేశ్యపూర్వకంగా కయ్యానికి దారితీసే పరిస్థితి దాకా వచ్చిందనీ అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు వెంటనే కలగచేసుకుని వాళ్లను అదుపులో ఉంచాలనీ ఇజ్రాయేలు ఇవాళ కోరింది.

ఈ విషయమై బ్రిటన్, ఫ్రాన్సులతో తాను సంప్రతించి, ఈ తగాదాను సమితి భద్రతా సంఘ విచారణకు పంపగలననీ, జాన్ ఫాస్టర్ డుల్లెస్ ఇజ్రాయేలుకు సమాధానం చెప్పాడు.

కైరోలో ప్రదర్శనలు

కైరో, మార్చి 26: ముస్లిం సోదర సంఘం, ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈజిప్టులో మరి కొన్ని చోట్ల సంఘాలు ఏర్పడ్డాయి. ఇవి ఆదివారం నాడు ఊరేగింపులు జరిపారు. పరిస్థితులను అదుపు చేయబోయి పోలీసులకూ ప్రదర్శనలకు తీవ్ర సంఘర్షణ జరిగింది.

ముస్లిం సోదరులంతా "ఖురాన్ నే మా రాజ్యాంగం. ఇస్లాం మతనిబంధనల ప్రకారం ప్రభుత్వం వ్యవహరించాలి" అని నినాదాలు చేశారు

ఇక, లిబరేషన్ పార్టీవాళ్లు "విప్లవ సంఘనాయకులే ప్రభుత్వం నిర్వహించాలి. దామల్ నజీర్ చిరకాలం వర్ధిల్లాలి" అని కేకలు వేశారు.

ఆ మనీదులో ప్రార్థనలు జరపటానికి జవరల్ నగీబ్, సాదీ అరేబియా రాజుతో అప్పుడే వచ్చాడు. వారికి దారిచేయడానికి పోలీసులకు దుస్సాధ్యమై పోయింది.

ఈ సందర్భంలో చాలా మంది పోలీసులు అరెస్టు చేశారు.

కెయిరో నగరంలో పర్యటిస్తే అక్కడ ఇన్నాళ్ళుగానే తిరుగుతూ ఉండే సైనికులు ఇవాళ చాలా సంచలనపడిపోయారు. రేడియో ప్రసార కేంద్రం, పత్రికా రాయబార కార్యాలయాలు మొదలైన చోట్ల సంఘాలు సంఘాలుగా ఉండే సైన్యాలు ఇవాళ లేవు. వాళ్లస్థానే పోలీసులు గస్తీ తిరుగుతున్నారు. సైనికులంతా తమ తమ శిబిరాలకే వెళ్ళి పోతున్నారు.

భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా విధానంపై తీవ్ర విమర్శలు

—ప్రజా సభలో చర్చ

న్యూఢిల్లీ, మార్చి 27: "సర్వసమానత్వంగల సమాజాన్ని నిర్మించుకోవాలంటే మన విద్యావిధానంమాడా అందరికీ అందుబాటులో ఉండేదిగా, అందరికీ చెందినదిగా ఉండాలి. ఆ ఆశయంతో మనం సంస్కరణ ప్రారంభించాలి కాని ప్రస్తుత విద్యావిధానాన్ని సంస్కరించడానికి ఇప్పుడు అవలంబిస్తున్న పద్ధతులు తలక్రిందుల వ్యవహారాలవలె ఉన్నాయి సంస్కరణకు మొదట విశ్వవిద్యాలయ విధానాలు తీసుకోబడ్డవి. తరువాత సెకండరీ విద్యావిధాన సంస్కరణకి ఒక కమిషన్ను నెలకొల్పారు బహుశా తరువాత మెట్టు ప్రాథమిక విద్యావిధాన సంస్కరణేమో!" అని ప్రజాసోషలిస్టు నాయకుడు ఆచార్య కృపలానీ ఇవాళ ప్రజాసభలో విద్యాశాఖ డిమాండ్లపై చర్చ జరిగిన సందర్భంలో విమర్శించారు.

విద్యాశాఖ డిమాండుపై ఇవాళ చర్చ పూర్తికాలేదు. ప్రస్తుత విద్యావిధానంపై జరగవలసిన నిర్దేశించబడిన చర్చ చివరికి హిందీ, ఉర్దూ, ఇంగ్లీషు భాషల ప్రాధాన్యాన్ని గురించి వాగ్వివాదంగా మారిపోయింది.

విమర్శకులలో శ్రీ పురుషోత్తం దాస్ టాండన్, సేఠ్ గోవిందదాస్ గార్లు హిందీభాషపట్ల కేంద్ర విద్యాశాఖ ప్రదర్శిస్తున్న వైముఖ్యాన్ని విమర్శిస్తూ, ఉర్దూపై ఘాటుగా వ్యాఖ్యలు చేశారు.

హిందీ భాషకు మనుగడ కోరినటుగా హిందీని రాష్ట్రభాష చేస్తే, దక్షిణాదివారికి కలిగే ఇబ్బందులను సభివారికి వివరించారు.

దాక్షిణాత్యులు తమ ప్రాంతీయ భాష, ఇంగ్లీషులతోపాటు మూడవ భాషగా హిందీ నేర్చుకోవాలన్నప్పుడు, ఔత్తరాహులు కూడా అదే విధంగా హిందీ, ఇంగ్లీషులతోపాటు మ

భూమి విక్రయం

తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ తాలూకా బోటలంకపు గ్రామ పల్లవరం గ్రామంలో శ్రీ మునిరాజారావుకి వుండుకున్న సర్వే నెం. మొంటుబిరాయితీ భూములు 9-4-1951 తేదిని మునిలో శ్రీ రాజావారి ఆఫీసులో క్రయమునకు వేలం వేయబడును. సదరు భూముల కాకినాడ-యానాం రోడ్డుకు సమీపములో వుండి, కోరంగి ప్రాజెక్టుక్రింద గోదావరి కాలువలవల్ల పల్లపు పొలము అగును. పుట్టాయింపు పరిమితి

(2) తోటపంపు	యు. 100-00
(3) గ్రాంటు యానాం	104.00
(4) బూరుగు తిప్ప	60-00

సదరు పంపులలో తోట పంపు అనే భూమి పేరను పుగాను, మిగ్రి వగైరా పెరక పంటలకు లాభకరమైన భూమి. వేలం మరుసటి, ఇతర వివరములు తునిలో శ్రీ రాజావారి ఆఫీసులో తెలుసుకోవచ్చును. వేలం పాటకు ముందు ప్రతి పాటదారున్నూ రు. 1,000/-లు ధరావతు చెల్లించవలసి వుండును.

తుని, 20-3-54. | కంభంపాటి సోమనాథం, దివాన్ అండ్ ముక్తార్.

ఆంధ్ర పబ్లిక్ సర్వీస్ కమిషను

అంధ్ర అగ్రికల్చరల్ సబార్డినేట్ సర్వీసునందు అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ సూపర్ వైజర్లను నియమించుట

ఆంధ్ర అగ్రికల్చరల్ సబార్డినేట్ సర్వీసునందు డైరెక్టు రిక్రూటు మెంటు పద్ధతిన అగ్రికల్చరల్ ఇంజనీరింగు సూపర్ వైజర్లను నియమించుటకు 1954 ఏప్రిల్ 19 తేది నాటి కంటల వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

అర్హతలు

I. (ఎ) మద్రాసు, ఆంధ్ర లేక అన్నామలై యూనివర్శిటి బి. ఇ. మెకానికల్ డిగ్రీ; లేక

గిండి, ఇంజనీరింగు కాలేజి, మెకానికల్ ఇంజనీరింగు డిప్లొమా లేక అప్పర్ సబార్డినేటు డిప్లొమా, లేక మద్రాసు, టెక్నాలజికల్ డిప్లొమా ఎగ్జామినేషన్ బోర్డువారి మెకానికల్ ఇంజనీరింగు లేక ఆటొమొబైల్ ఇంజనీరింగు డిప్లొమా; మరియు

(బి) అనుభవము ఒక సంవత్సరము వర్క్ షాపులో అనుభవము లేక

II. బి. ఎస్సి (అగ్రికల్చర్) డిగ్రీ లేక అగ్రికల్చరల్ ఇంజనీరింగులో స్పెషల్ ట్రేయినింగు పొందియుండవలెను.

వయస్సు :

1-7-1954 నకు 28 సం॥రాలలోపుగా వుండవలెను.

షెడ్యూల్డు కులములు, తెగలు చెందకబడిన జాతులకు, ప్రభుత్వపు శాశ్వతోద్యోగులు, యుద్ధములో పనిచేసినవారు, బ్రహ్మప్రభుత్వపు మాజీ ఉద్యోగులు, దేశరక్షణాఖండి తిగ్గింపబడిన సివిలియన్ పర్సనల్ వీరి వయసుగూర్చి అభ్యర్థులకు కమిషన్ వారు యిచ్చు సలహాలు వగైరాలలో 4, 11 పేరాగ్రాఫులయందు విశదపర్చియున్నది. పాకిస్థాన్ నుండి వలసవచ్చిన కొందరికులు, 1950-51 లో వైయ్యమునుండి తిగ్గింపబడినవారు, వయసు, విద్యార్హతల విషయములో నిమిత్తము లేకుండ దరఖాస్తు చేయవచ్చును.

పూర్తి వివరములు, దరఖాస్తు ఫారములు కలెక్టరీ, ఆంధ్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్, మద్రాసు-6 వారికి యే ఉద్యోగమునకు సంబంధించిన దరఖాస్తు ఫారము కావలసినదో వివరించుచూ, స్వంతి అడ్రసు గల పోస్టు కవరుతోటి వ్రాసి పొందవచ్చును. స్వంతి అడ్రసు గల పోస్టు కవరు పంపనివారికి దరఖాస్తు ఫారములు పంపబడవు.

మరా:-స్వంతి అడ్రసుగల కవరు అతుపుపత్రం 9॥ పాడవుగలదిగా వుంటూ, ఒకఅణా పోస్టుస్టాంపు అంటించి యుండవలెను.

వాణిజ్య, పరిశ్రమల శాఖ, ఆంధ్ర స్టేట్.

దిగువ వివరింపబడిన యోగ్యతలు గల వారిని అసిస్టెంటు డ్రైవర్ ట్రేయినీస్ గా నియమించబడుటకు. 10-4-1954 తేది పా॥ 5 గంటలవరకు దరఖాస్తులు పంప గోరబడినవి.

యోగ్యతలు :

(1) మద్రాసు వాణిజ్య, పరిశ్రమల, శాఖవారిచే అంగీకరింపబడిన యే వారి శ్రామిక పాఠశాలలో గాని మెకానిక్సు, మెటల్ వర్క్సు లేక ఫిట్టింగు సర్టిఫికేటు పొందియుండవలెను. లేదా యే మెకానికల్ వర్కు షాపులో గాని నూడు పంగులు అపరేటివ్ సర్టిఫికేటులు తిరిగి దాఖలాలు చూపవలెను.

(2) తెలుగు వ్రాయను, చదువను తెలిసి యుండవలెను.

వయస్సు : 1-7-54 కు 25 సంవత్సరముల లోపుగా నుండవలెను.

నెల ఒకటకి రు. 30/-లు వంతున ట్రేయినింగు కాలములో స్టైపెండ్సు యివ్వబడును. ఈ ట్రేయినింగు సాధారణముగా ఒక సం॥ వుండవచ్చును. ఇండస్ట్రియల్ ఇంజనీరు, కామర్సు & కామర్సుశాఖ, ఆంధ్ర, 20, అలివర్ రోడు, మైలాపూరు, మద్రాసు - 4 కు దరఖాస్తులు పంపవలెను.

జాయింట్ డైరెక్టర్ ఆఫ్ కామర్సు & కామర్సు, ఆంధ్ర.

తిరుపతిలో త్యాగరాజ ఉత్సవాలు

దేవస్థానం ధర్మకర్తల బోర్డు అధ్యక్షునిచే ఉపక్రమణ

తిరుపతి, మార్చి 25: త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాలు, 22 వ తేదీన యిక్కడ ప్రారంభమైనవి. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల బోర్డు అధ్యక్షులు శ్రీ వి. ఎస్. త్యాగరాజ మొదలియారుగారు ప్రారంభోత్సవం జరిపారు. మాజీ ఎం. ఎల్. సి. దేవస్థానం ధర్మకర్తలలో ఒకరుగా శ్రీ జి. వెంకటరెడ్డిగారు సభకు అధ్యక్షత వహించారు.

త్యాగరాజస్వామి ఉత్సవాల నిర్వహణకుమిట కార్యదర్శి శ్రీ పి. రాధాపతిగారు, సభికులకు స్వాగతం చెప్పి, 1943 నుంచీ, యీ ఉత్సవాలు ఎలా నిర్వహింప బడుతున్నదీ వివేదికలో వివరించారు. స్థలంవిరాళంగాయిచ్చిన శ్రీమాన్ అర్కాట్ వెంకటపతి దీక్షితులు గారిని ఉత్సవాలజరిపే హాలు నిర్మాణానికి భవధాన్య రూపములలో విరివిగా విరాళాలిచ్చి తోడ్పడిన శ్రీమంతుల వారాయణ దాసోజి, ప్రభృతులకు కార్యదర్శి కృతజ్ఞతా పూర్వకవందనాలు తెలియజేశారు.

త్యాగరాజ మొదలియారుగారు ఉత్సవాలను ప్రారంభిస్తూ త్యాగరాజు దక్షిణాదిన తమిళ ప్రాంతంలో జన్మించినప్పటికీ, ఆయన తెలుగులో కీర్తనలను వ్రాశారు. తమిళనాడు విద్వాంసులు, ఆ కీర్తనలకు జవాదారణ సంపాదించారు. త్యాగబ్రహ్మ భక్తికి భాషాభేదాలు లేవు. ప్రస్తుత పరిస్థితులలో, త్యాగరాజు జీవితం మనకు ఒక గుణపాఠంగా ఉండాలి" అని హెచ్చరించారు.

చాలా యిబ్బందిపడి త్యాగరాజ ఉత్సవాల నిర్వహణకు భవనం నిర్మించగలిగిన ఉత్సవ సంఘాన్ని ఆయన అభినందించారు. తిరుపతి పౌరులు అసంఖ్యాకంగా యీ ఉత్సవాలలో పాలొనవలెనని విజ్ఞప్తి చేశారు.

రాజకీయంగానూ, భాషా విషయంగానూ మార్పువచ్చినప్పటికి తమిళనాడు విద్వాంసులు, యిన్నాళ్లులాగానే యిక్కడికివచ్చి, గానకచ్చేరీలజరుగగలరని నా నమ్మకం. త్యాగరాజ కీర్తనలను గానంచేసి ప్రచారమునర్చడంలో వారు యితరులకు తీసిపోరు అని ఆయన అన్నారు.

అధ్యక్షులు జి. వెంకటరెడ్డిగారు ప్రసంగిస్తూ, త్వరలో నే యిక్కడ ప్రత్యేక విశ్వవిద్యాలయం యేర్పడబోతున్నది. గనుక, సంగీతాది లలితకళలకు మంచి భవిష్యత్తు ఉంటుందని విశ్వసిస్తున్నానని అన్నారు.

శ్రీ టి. శ్రీనివాసన్ గారి వందన సమర్పణతో సభ ముగిసింది.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి

కర్నూలు, మార్చి 25: గుంటూరు జిల్లాలోని పంతిరాపూరు, తిమ్మసముద్రం గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయుంబడుమని అధ్యర్థించుతూ శాసన సభ్యుడు ప్రకటకోటయ్యగారు ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారికి ఒక విజ్ఞప్తి సమర్పించారు. ఆ రెండు గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయుండడంవల్ల ప్రభుత్వానికి సుమారు పదివేల రూపాయల ఆదాయంకూడా వస్తుంది. ఈ ప్రణాళికకు అయ్యే ఖర్చు రూపాయలలో ఇరవై అయిదు వేలరూపాయను ఆ గ్రామ పంచాయతీలు, ప్రజలు భరించుతారనికూడా ఆ విజ్ఞప్తిలో వివరించబడినది.

ఈ సూచనను త్వరలో పరిశీలింపజేస్తానని ఉపముఖ్యమంత్రి కోటయ్యగారికి వాగ్దానంచేసినట్లు తెలుస్తున్నది.

ఎరుకలజాతికి సౌకర్యాలు!

ప్రభుత్వానికి అభ్యర్థన

ఉయ్యాలవాడలతోట్లగూడెం, మార్చి 23: ఆంధ్రరాష్ట్ర ఎరుకులసంఘ గుంటూరుజిల్లాశాఖ ప్రతినిధులు సమావేశం యీ నెల 19 వ శ్రీ రామేశ్వరంబాయమ్మగారి అధ్యక్షతన జరిగింది. రాత్రి బహిరంగసభ జరిగింది. వడ్డూడి గోపాలకృష్ణమూర్తిగారు మహాభినిష్క్రమణం ప్రారంభించారు. అధ్యక్షులు, పొన్నాపత్యనారాయణ, లాల్ నాయక్, తిరువీధుల పాంబయ్య, గాలేటి వెంకటేశ్వర్లు, మెక్కొండ మస్తాన్‌రావుగార్లు ప్రసంగించారు. బంజరు భూముల పంపకంగురించిన సమాచార సేకరణలో ఎరుకల, పాముల, బుడబుక్కల, సుప్పలువారినుకూడా చేర్చాలనీ, ఎరుకులవారిని పెద్దాపురాలజాతుల్లో చేర్చాలనీ, అధికారుల దౌర్జన్యాలు అరికట్టాలనీ, పంది ఎరుపు అమ్ముకొని జీవించుటకు ఎరుకలవారు అలవాటుపడినందున, పంచాయతీలు ఆ ఎరుపును వేలం వేసేపద్ధతి విరమించాలనీ, బుట్టలు, తిట్టలు అల్లుకు నెందుకు ఈతిమ్మను, కొండచువ్వను, పుచిలింగా తెమ్మికోవిన్నాలనీ వేం పెట్టరాదనీ, ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు. జిల్లా సంఘానికి పాలపర్తి వీరమ్మగారిని కార్యదర్శిగా మరి 35 మందిని సభ్యులుగ ఎన్నుకున్నారు. పేదప్రజల బ్రతుకు బ్రకథ చెప్పబడెను.

శ్రీ శంభుప్రసాద్

కర్నూలు, మార్చి 28: పార్టి మెంటుసభ్యులు, ఆంధ్రప్రతిక సంపాదకులు శ్రీయుతులు శంభుప్రసాద్ గారు నేటిఉదయం మద్రాసునుంచి ఇక్కడికి వచ్చారు.

పొగాకు రైతుల దుస్థితి

కేంద్రప్రభుత్వం ఆదుకోవాలని రంగాగారి విజ్ఞప్తి

ఒంగోలు, మార్చి 26: "ఆంధ్ర దేశంలో 6 కోట్ల నూరుల కిమ్మటుగల పొగాకు అమ్ముడు పోవండా విల్వ పడివున్నది. ఇందువల్ల రైతులు చాలా నష్టపడ్డారు. ఈ పొగాకు అమ్ముడుపోయేటట్లు చూడవలసిన కేంద్ర ప్రభుత్వవిధి. పొగాకుపై మీద రైతులకు ఋణసౌకర్యం కల్పించకపోతే రైతులు కోలుకోలేరు" అని ఆంధ్ర కృషికారీ లోక్ పార్టి నాయకుడు శ్రీ ఎన్. జి. రంగాగారు, నిన్న త్రోవ మంటల్ గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ చెప్పారు.

గ్రామాలలో రైతుల అవసరాలు స్వయంగా తెలుసుకొనేందుకు తాము యీ పర్యటన ప్రారంభించామని రంగాగారు వివరించారు.

కిసాన్ సంఘాల విషయం ప్రస్తావిస్తూ యితర దేశాలలో, యీ సంఘాలకు లభించిన గౌరవాదరాలు, మన దేశంలో లభించడం లేదని, యిది చాలా శోచనీయమని అన్నారు.

ఆంధ్రప్రభుత్వంలో రైతాంగానికి చెందినవారు మంత్రులుగా ఉన్నప్పటికీ రైతుక్షేమాన్ని వారు పూర్తిగా విస్మరించారని, రైతులకు వారేమీ చేయడం లేదని, విమర్శించారు.

కాంగ్రెసు విషయం చెబుతూ: ఆంధ్రలో కాంగ్రెసు పతనమై పోయింది. మనకాలపార్టీల సహకారం లేనిదే పనిచేయలేకుండా ఉన్నది. ఈ కాంగ్రెసు ప్రభుత్వం రైతులపై అదనంగా పన్నులు విధించడంవలన మా పార్టీ కాంగ్రెసును వ్యతిరేకిస్తున్నది. వాగ్దానాలు, ఉద్యోగాలు ఆశపెట్టి మా పార్టీలో నుంచి యిద్దరిని లాగేశారు. వారిలో ఒకరైన లచ్చన్నగారు, కాంగ్రెసు కృషికారీ పార్టీల మధ్య భేదాలు రావడం వల్ల రాజీనామా చేసి బయటకు వచ్చారు. నేను నాయకుడినైనప్పటికి నాకు తెలియకుండా మా పార్టీలో ఒక్కొక్కరికే, మంత్రిపదవుల ఎరచూపి, ఆంధ్రప్రభుత్వం తమవైపు త్రిప్పకోవాలని ప్రయత్నించింది. ప్రకాశం విశ్వనాథం గారిలు మంత్రిపదవులకోసమే నాయకులు చెప్పినా వినకుండా పార్టీలు వదలివేశారు. లాక్ పార్టీలో యిదెన్నోటికి సంభవించును. మీరంతా యీ పార్టిని బలపర్చాలి" అని రంగాగారు విజ్ఞప్తి చేశారు. పండికొండ ప్రాజెక్టువిషయం ప్రస్తావిస్తూ, ఆంధ్రప్రభుత్వం యీ ప్రాజెక్టు కేంద్రప్రభుత్వం చేతిలో వున్నదని అంటున్నారు. కాని ఆంధ్ర ప్రభుత్వం యీ ప్రాజెక్టుకు సంబంధించిన కొగితలేవి ఢిల్లికి పంపలేదని తెలిసింది. అసలు యీ ప్రాజెక్టు విషయంలో ఏమీ శ్రద్ధతీసుకోవడం లేదు. ఈప్రభుత్వాన్ని బలపర్చరాదు" అని ఆయన హెచ్చరించారు.

పార్టీనిధికి 361 రూ.లు రంగాగారికి సమర్పించారు. (స్వ. వి.)

"పొగాకుపై కొత్త పన్నులు న్యాయంగాదు"

కర్నూలు, మార్చి 25: రాష్ట్రంలో పొగాకు ఉత్పత్తి వ్యాపారములు, తీవ్రసంక్షోభమునకు గురియైన ప్రస్తుత సమయంలో పొగాకుపై కొత్తగా పన్నులు వేయడం తగదు అని రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీ బాచిన సుబ్బారావుగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

"కేంద్రప్రభుత్వానికి పొగాకు ఎక్సైజు పన్నుద్వారా వస్తున్న 36 కోట్ల రూ.ల ఆదాయంలో సగం ఆంధ్రజిల్లాలనుండే వస్తున్నది. బ్రిటిష్ వగైరా విదేశాలకు ఎగుమతి చేయుటవల్ల వచ్చే షుమారు 15 కోట్ల రూ.ల విదేశీ ద్రవ్యము గుంటూరుజిల్లా వర్తినియా పొగాకువలనే వస్తున్నది. బీడీ పాదులు ఉపయోగించే నాటు పొగాకుపై పౌనుకు 0-6-0 ఎక్సైజుడ్యూటీలు అంటె 500 పౌండ్ల పుట్టెకి 187-8-0 లభిస్తున్నది. సిగరెట్లకు ఉపయోగించే పొగాకుమీద పౌనుకు 1-0-0 మొదలు 7-8-0 వరకూ పన్ను వసూలు చేస్తున్నారు. యీ పన్నులే హెచ్చుగా ఉన్నందున ఉత్పత్తిదారులు, పనియోగదారులు విపరీతంగా నష్టపడుతున్నారు.

ఈ పరిస్థితుల్లో రాష్ట్రప్రభుత్వం కొత్త పన్నులప్రమేయం మానుకోవాలి. పొగాకు సంబంధించిన ప్రధాన సమస్యలు పరిష్కరించే అధికారం కేంద్రప్రభుత్వానికిమాత్రమే ఉన్నందున మన రాష్ట్రప్రభుత్వము తెగిన పతిడి తీసుకొని రావాలి. ఉత్పత్తిదారు రక్షణకు, కేంద్రప్రభుత్వం ఎక్సైజు పన్నులో పెద్ద ముతం కేటాయించేటట్లు చేయాలి. వ్యాపారస్థులు నంతివరకు పొగాకు పై ప్రస్తుతం వున్న పన్నులను తగ్గించాలి" అని సుబ్బారావుగారు తమ విజ్ఞప్తిలో తెలిపారు.

ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతాలు

విజయనగరం, మార్చి 22: ఆంధ్రప్రభుత్వ పరిహారద్దు ప్రాంతాల స్పెషల్ ఆఫీసులు, శ్రీ డి. బసవరాజుగారు నిన్న పార్వతీపురం వచ్చారు. ఒరిస్సాలో కలుపబడిన కోరాపుట్ జిల్లా విషయము గురించి, శ్రీయుతులు డా॥ గిడుగు సీతాపతి, ఎ. మోహనరావు, పి. ఎల్. ఎన్. రాజు వామనమూర్తి, ప్రభృతులు పాల్గొన్నారు. ఎం. రామమూర్తి, యం. రామమూర్తి, ఎ. అప్పారావు గారలితో నూ, మరి కొందరితో నూ సంప్రదించారు.

సాధ్యమైనంత త్వరలో 'సందికొండ'కు అనుమతి

హైదరాబాద్ శాసనసభలో పబ్లిక్ వర్క్సుమంత్రి మేల్కోటే ప్రకటన

హైదరాబాదు, మార్చి 27: "హైదరాబాదు ప్రభుత్వ అభ్యర్థన ననుసరించి భారతప్రభుత్వంవారు సాధ్యమైనంత త్వరలో సందికొండ, పూర్ణియా ప్రాజెక్టుల నిర్మాణాన్ని మంజూరు చేస్తారని ఆశిస్తున్నాము" అని పబ్లిక్ వర్క్సుశాఖ మంత్రి డా॥ మేల్కోటే ఈవేళ ఇక్కడ ప్రకటించారు.

డా॥ మేల్కోటే తన పబ్లిక్ వర్క్సు, కార్మిక శాఖలకు కోరిన 13,20,94,430 రూపాయలను హైదరాబాదు అసెంబ్లీ ఈవేళ ఆమోదించింది.

ఈ డిమాండ్లపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ మంత్రి ఈ క్రింది విధంగా చెప్పారు: "సందికొండతప్ప మరి ప్రాజెక్టును మేము కృష్ణానదిపై నిర్మించ దలచడంలేదు. ఈ ప్రాజెక్టును ఆంధ్ర, హైదరాబాదు ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తవి. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతికశాస్త్రీయ విషయాలు యిప్పుడు పరిశీలనలో వున్నవి. త్వరలో కేంద్రప్రభుత్వం నుండి సమాచారం తెలుస్తుందని ఆశిస్తున్నాను.

పూర్ణియా ప్రాజెక్టును మొదటి పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని రాష్ట్రీయప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని గట్టిగా కోరింది. ప్రారంభి ఖర్చులకుగాను 5 లక్షల రూపాయలు మంజూరుచేశాము గూడాను.

తుంగభద్రా హైడ్రో-ఎలెక్ట్రిక్ ప్రాజెక్టును కేంద్రం మంజూరుచేసింది సాంకేతిక సహకార సంస్థనుండి సహాయం రాగానే ఈ ప్రాజెక్టుపని ప్రారంభమవుతుంది. ఈ ప్రాజెక్టు మూలముగ మొదట రాయచూరు జిల్లాకు, తరువాతి నారాయణపేట, గుల్బర్గా మహాబూబ్ నగర్ లోని కొన్ని భాగాలకు విద్యుచ్ఛక్తి సరఫరా అవుతుంది.

ఈ సంవత్సరం నవంబరు నుంచి నిజాం సాగర్ హైడల్ ప్రాజెక్టు నుంచి హైదరాబాదు నగరానికి విద్యుచ్ఛక్తి సరఫరా అవుతుందని ఆశిస్తున్నాను. రామగుండం థర్మల్ ప్రాజెక్టు 1955 లేక 1956 లో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ప్రారంభిస్తుంది. ఈ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి అయినప్పుడు 10, 15 సంవత్సరాల్లో రాష్ట్రానికంతటికీ విద్యుచ్ఛక్తి సప్లయి చేయవీలవుతుంది.

పెద్ద ప్రాజెక్టులయిన తుంగభద్రా, కడమ్, రాజోలిబండ ప్రాజెక్టులలో పని సంతృప్తికరంగా సాగుతున్నది. తుంగభద్రప్రాజెక్టుపనులు ఆలస్యంగా ప్రారంభిమైనవి. 1950 నుంచే అవి సాగుతున్నవి. ఈ ఆలస్యమును భర్తీ చేయడం మాత్రమేగాక మద్రాసువైపున జరుగుతున్న పనితో సమంగా పనులు జరుపుతున్నందుకు హైదరాబాదు ఇంజనీర్లు ప్రశంసార్హులు. ఈ ఇంజనీర్లు 2 కోట్ల రూపాయలు ఆదాయంగూడా చూపారు. కాల్వ 66 మైలువరకు పని సాగుతున్నది. యీ సంవత్సరం జూన్ నాటికి నీళ్లు 29 మైలువరకు ప్రవహిస్తవి. కేంద్రం నుంచి ద్రవ్యం రావడం ఆలస్యమవుతున్నప్పటికీ నిర్ణీతకాలంలోపుగా పని పూర్తిచేయడానికి సర్వప్రయత్నాలు జరుగుతున్నవి. ఇంకా 766 లక్షల రూపాయలు ఖర్చు చేస్తేనేగాని ప్రాజెక్టు పూర్తికాదు.

మణిగిపోయే భూముల వారికి పరిహారం చెల్లించే సమస్యవల రాజోలిబండా ప్రాజెక్టుపనులను మెల్లమెల్లగా సాగించాల్సి వస్తున్నది. నవంబరు నుంచి పనులు శీఘ్రంగా జరుగుతవి. నీళ్లు 45 వ మైలువరకు ప్రవహిస్తవి. 1955 ప్రాజెక్టు పూర్తి అవుతుంది. ఈ సంవత్సరం జూన్ నాటికి కడంబద్ద 50 వేల ఎకరాల భూమి సాగులోనికి వస్తుంది.

ఇంతవరకు 83 లక్షల రూపాయల ఖర్చుతో 1,183 చెరువులను మరమ్మతు చేశాము. ఇందువల్ల 92,086 ఎకరాలు సాగులోనికి వచ్చాయి. వచ్చే జూన్ నాటికి యింకా 660 చెరువుల మరమ్మతు పూర్తి అవుతుంది.

మన గ్రామాల్లో నిరుద్యోగ సమస్య అంటూ లేదు. విద్యాధికులలోను, పారిశ్రామిక కార్మికులలోను నిర్వాళి పారత్వం ప్రబలి వున్నది. వివిధ నిర్మాణాలలో అధమపక్షం 35 వేల మందికైనా పని చూపాలనే ఆశయంతో నేను పనిచేస్తున్నాను.

పనివారిని పంపివేసిన విషయంలో ప్రతిపక్షంవారు తెలిపిన లెక్కలు అతిశయోక్తులుగా వున్నాయి. పాతిమిల్లుల కార్మికుల ప్రావిడెంటు ఫండును వినియోగించాలని కోరడంసమంజసంకాదు. నిరుద్యోగులై పోయే కార్మికుల సహాయార్థం ప్రావిడెంటు ఫండు ఉద్దేశించబడింది నిరుద్యోగులై పోయిన పనివారికి సహాయం చేసే నిమిత్తం 'పట్టణ నిరుద్యోగనిధి' నుండి కొంత ద్రవ్యం కేటాయించాలని మేము కేంద్రప్రభుత్వాన్ని కోరాము పారిశ్రామిక సంస్థలను మూసివేసేధోరణి తగ్గింది. 1953-54 లో వాల్టుఖాకీరీలు మూతిమీ మూతిపడ్డవి. పనివారిని పనులనుండి తొలగించకుండా చూడడమూ, పంపివేయబడినవారికి యితర పనులు చూపడము ప్రభుత్వ ప్రధాన పైనున్నది.

మాజీ సైనికుల పునరుద్ధరణకు 18 లక్షలరూపాయలు ఖర్చుచేశాము. నిజాం సాగర్ ప్రాజెక్టు "యూ ధన్ చక్కెర ఫాక్టరీ ధర్మపురిలో నిజామాబాదు జిల్లాలో యిప్పుడు నిరుద్యోగబాధ లేదు"

శ్రీ దేశ్‌పాండే విమర్శ

కార్మికులు నానాకష్టాలుపడుతూ వుండగా కార్మికశాఖ చూస్తూవూరకున్నదని ఆరోపిస్తూ ప్రతిపక్షవర్గ నాయకుడు శ్రీ దేశపాండే ఇలా అన్నారు 'కార్మికశాఖవారు యజమానులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. ఫాక్టరీలవారు పనివారిని తీసివేయకుండా ప్రభుత్వంచూడాలి. కార్మికులుచేయాల్సిన పని హెచ్చింది. బట్టలమిల్లులలో మరమగ్గాలను ఉపయోగించకూడదు మరమగ్గాలను యేర్పరచడంవల్ల కొంతమంది పనివారిని తీసివేయవలసివస్తుంది. నిరుద్యోగనివారణకు సమర్థమైన చర్యలు తీసుకోలేదు. నిరుద్యోగ భీమాపథకాన్ని సాతంపేశారు, మునిసిపల్ చేతివాటబోర్డు సలహాలను అమలుచేయలేదు. పనివారు ప్రజాస్వామిక పద్ధతిలో తమ కోర్కెలను తెలుపుకోదలచినప్పుడెల నిషేధాజ్ఞ జారీచేసూ వుండడం శోచనీయము ఫాక్టరీల యజమానులు పనివారితో సమాలోచనలు జరిపిన మీదటనే పనివారి పరిస్థితులను మార్చాలి ఒక కార్మిక యూనియనుకు మరొక యూనియనుకు మధ్య ప్రభుత్వం వివక్షత చూపగూడదు. పారిశ్రామిక ట్రిబ్యూనల్ ఎవార్డును నిరాలస్యంగా అమలుచేయాలి."

వ్యవసాయశాఖకు కోరిన 5 లక్షలు రూ గూడా సభ్యులు నుంజారు చేశారు. ఈడిమాండుపై జరిగిన చర్చకు మంత్రి చెన్నారెడ్డిగారు సమాధానమిస్తూ పశువుల తీవ్రతకి కారణం నాన్ కేడ్ లో 118 ఎకరాలు కొనుసంపాదించినట్లు తెలిపారు.

రాజమండ్రిలో ఇళ్లపన్ను హెచ్చింపు

బహిరంగసభలో అసమ్మతి

రాజమండ్రి, మార్చి 24: రాజమండ్రి పట్టణ రేటు పేయర్ల సంఘము వారి యాజమాన్యమున ఈనెల 21-వ తేదీన లింగపురమందిరంలో సంఘ ఉపాధ్యక్షులు శ్రీ ముట్నూరి వెంకటసోమసుందరంగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. వరదవల్ల విపరీతంగా నష్టపోయిన ఈపట్టణములో ఇప్పుడు ఆస్తిపన్ను రివిజన్ పేరుతో హెచ్చింపుచుట అధర్మమని చాలమంది ఉద్ఘాటించారు. శ్రీయుతులు యేలూరి సూర్యారావు, బొడ్డు సింహాచలం, మైలవరపు శివకుమారశాస్త్రి, బాలాజీదాస్, ఎం. వి. ఎస్. సూర్యనారాయణార్జి, వంకాయల సుబ్బారావుగార్లు మాట్లాడారు. పన్నుల రివిజన్ విషయములో హెచ్చింపవద్దని కౌన్సిలర్లకూ అధికారులకూ విజ్ఞప్తులకుగాను శ్రీ సోమసుందరం, పాలకోడేటి సూర్యప్రకాశరావు, మంచిరాజు చంద్రశేఖరం, ఎలూరి సూర్యారావు, నిడమర్తి వెంకటనరసింహంగారితో ఒక రాయబార కమిటీ ఏర్పరచబడినది.

వేసవిలో త్రాగనీరు అందుబాటులో వుండేందుకుగాను రోజల్లా కొళాయిలు తెరచి వుంచాలనీ, వీధులలో ఇంకా పంపులు హెచ్చుచేయాలనీ అధ్యక్షుడూ తీర్మానించారు.

ఈ సంఘము రిజిస్టరు చేయుటకుగాను కల్నల్ రాజు, శ్రీయం. వి. కృష్ణ, శ్రీ ఎం. వి. సోమసుందరం, శ్రీ జి. ఎస్ బాలాజీదాస్, శ్రీ అయ్యగారి చిరంజీవిగార్లతో ఒక ఉపసంఘమును ఏర్పాటుచేశారు. (స్వ. వి.)

తిరుపతిలో 8 దుక్కుల వర్షం

తిరుపతి, మార్చి 26: నిన్న వేసవి ఝామున, సాయంకాలము యిక్కడి పెద్దవర్షంపడింది రేణిగుంట, ఆ పరిసర గ్రామాలలో మొన్నరాత్రి సుమారు 8 దుక్కుల వర్షంపడింది. పుత్తూరు ప్రాంతమున కొన్ని గ్రామాలలో 10 దుక్కులు వర్షంపడినట్లు తెలిసింది.

ఈ వర్షంవల్ల ఇక్కడి 22 నుంచి జరుగుతున్న త్యాగరాజస్వామి ఉత్సవాలకు కొంత ఆటంకం కలిగింది.

నూర్పు కృష్ణాజిల్లా మహాసభలు గుడివాడలో, ఏప్రిల్ రెండవవారములో జరుగును.

కంభం స్టేషన్‌లో అల్లరులు

ఇంతవరకూ 17 మంది అరెస్టు

కంభం, మార్చి 25: కంభం రైల్వే స్టేషనులో జరిగిన అల్లరుల ఫలితంగా యింతవరకు రైల్వే పోలీసువారు 17 మందిని అరెస్టు చేశారు. ఇందులో కంభం తాలూకా రైతు సంఘాధ్యక్షులు ఒకరే యీ తాలూకాకు సంబంధించినవారు తతిమ్మా 16 మంది నెల్లూరు జిల్లాకు చెందినవారు. జిల్లా పోలీసు సూపరింటెండెంటు ఇంకా యిచటనే యున్నారు.

ఆంధ్రలో వోటర్ల జాబితాల సవరణ

కర్నూలు, మార్చి 24: ఆంధ్రలో కొన్ని ప్రాంతాలు ప్రాంతంలో బాగాను, తతిమా ప్రాంతాల్లో మామూలుగాను వోటర్ల జాబితాలు సవరింప బడతాయి బాగా సవరణ జరిపింపబడు ప్రాంతాల్లో మే 1 నుంచి పని ప్రారంభిస్తే సెప్టెంబరు 30 వ తేదీ కల్లా జాబితాలు తయారవుతాయి. అదేవిధంగా మిగతా ప్రాంతాల్లో పని మే 1 నుంచి ప్రారంభిమై జాబితాలు ఆగస్టు 31 నాటికి ప్రచురించబడుతాయి.

ఈ జాబితాలు యీ సం॥ మార్చి 1వ తేదీ అర్హమైన తేదీగా దృష్టి యందుంచుకొని సవరింపబడవలసి వుంది. అర్హమైన కాలం 1953 క్యాలెండరు సం॥; అనగా, 21 సం॥ లకు తక్కువగానటువంటివన్నీ, ప్రజాప్రాతినిధ్యపు చట్టం 16 వ సెక్షన్ ప్రకారం అనర్హులుగా ప్రకటింపబడనటువంటివన్నీ, ఆనియోజక వర్గంలో 1953 సం॥లో 180 దినములకు తక్కువగాకుండ వుంటూ వున్నటు వంటివన్నీ వ్యక్తి యొక్క సం॥ సవరణ ప్రకారం వోటర్ల జాబితాలో తన పేరు నమోదు చేయించుటకు అర్హుడైయున్నాడు.

బాగా సవరణ జరుగనున్న ప్రాంతాల్లో యింటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారు. అప్పుడు మార్పులు చేయబడిన ప్రథమ వోటర్ల జాబితా తయారవుతుంది. మామూలుగా సవరణ జరుపబడే ప్రాంతాల్లో యింటింటికీ విచారణ జరగదుగాని జాబితాలనుంచి తొలగింపబడిన వారి పట్టీ వకటి తయారుచేయ బడుతుంది (చనిపోయిన వారి సంఖ్య లెక్కలో తీసుకునే వారి పేర్లు తొలగింప బడతాయి) 21 సం॥ లు వయస్సు వచ్చినవారు తమ పేర్లు చేర్పించుకొనుటకు సరియైన గడువు లోపల తమ దరఖాస్తులు దాఖలు చేయాల్సి వుంటుంది. గతి సం॥ బాగా సవరణ జరుపబడిన 12 మున్సిపల్ ప్రాంతాల్లో తిరిగి ఎక్కువ సవరణ జరుపబడదు. (స్వ. వి.)

చిత్తూరుకు హైవేస్ చీఫ్ ఇంజనీరు రాక

చిత్తూరు, మార్చి 24: ఆంధ్రప్రభుత్వ హైవేస్ చీఫ్ ఇంజనీరు శాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ ఫ్రెడరిక్ గారు మొన్న రాత్రి యిక్కడికి వచ్చారు. నిన్న రోజంతా పట్టణంలోని ప్రభుత్వక్వార్టరుల రోడు పరిశీలించారు. మునిసిపల్ సంఘ సభ్యులు శ్రీ జి. కె.

1 రుద్రకేతుమూర్తి ఔషధం
వంశానం ఎవ్వటికిన్ని అక్కరలేనివారికి ....రూ. 10-0-0
2 శుక్రగ్రహ రాజభస్మం
సంతానం కలుగుటకు ....రూ. 10-0-0
పోస్టు ఖర్చులతో సహా
విలాసం: స్వామీజీ, 30. ప్రహస్నుపోర్టు పెరంబూర్ బేంక్స్ పోస్టు, మద్రాసు 12

దక్షిణ రైల్వే

1954 ఏప్రిల్ 1 వ తేదీనుండి మీటర్ గేజ్ రైల్ల రాకపోకలలో మార్పులు:

నెం. 609 మదరాసు-తిరువేంద్రము ప్యాసింజరు మార్చి 31 తేదిరాత్రి 21-40 గంటలకు బదులు 20-35 గంటలకు ఎగ్మూరు (మదరాసు) సేవక్ బయలు దేరుతుంది పై వివరాల ప్రకారము తిరువేంద్రమునకు వెళ్లును.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్.

దక్షిణ రైల్వే

పెండరు నోటీసు

పేకు కొయ్యా, గట్టి కొయ్యా తుంటలు, టి.డబ్ల్యు. మరియు హెచ్. డబ్ల్యు పనికిమాలిన తుక్కు ముక్కలు. రంపపు పొట్టు, డీల్ వుడ్ పలకలు వగైరాలు పెరంబూరు, & గోల్డన్ రాక్ పందిలి స్టోర్సు డిపోలలోనుండి 1954 ఏప్రిల్ 1 తేదీనుండి 1955 మార్చి 31 తేదీవరకు క్రయము చేసి, తీసికొనవుటకు సీలు వేసిన పెండర్లు 1954 ఏప్రిల్ 14 తేదీ సా॥ 3 గం॥ల వరకు కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు, అయనావరం పోస్టు, మద్రాసు - 23 వారి ఆఫీసులో దాఖలు చేసికొనబడి, 1954 ఏప్రిల్ 15 తేది ఉ॥ 11-0 గం॥లకు తెరువబడును.

పెండరు ఫారము పొందిన తరువాతి, పెరంబూరు గోల్డన్ రాక్ డిస్ట్రిక్టు కంట్రోలర్ ఆఫ్ స్టోర్సువారికి వ్రాసి అమ్మకమునకు చూపెట్టవలసినదని తెలిపి చేసికొనవచ్చును. పరుకువున్న ప్రదేశమున కే డిలివరీ యివ్వబడును.

పెండర్లు నిర్ణీతఫారములో నుండవలెను. ఈ ఫారములు, కాపీ 1 టికెట్ రు. 5/- కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు, మద్రాసు 28 వారికి రొక్కముగానైని, మనియార్డరు ద్వారానైని చెల్లించి, (ఆఫీసు రోజులలో ఉ॥ 10-30 నుండి మ॥ 3 వరకు, కనిపార రములలో ఉ॥ 10-30 నుండి మ॥ 12 వరకు) కొనుగోలు చేయవచ్చును. తమ పేరు అడ్రసు వివరముగా తెలుపుమా, పొందవచ్చును. ఈ సొమ్ము తిరుగురాదు. మరొక విధముగా పంపిన సొమ్ము అంగీకరింపబడదు. పెండరు ఫారములు వి. పి. పి. పంపబడవు. అది యితరులకు అప్పు చేయగూడదు.

1954 ఏప్రిల్ 12 తేదీ మ॥ 3 గం॥ల పైన పెండరు ఫారములు పట్టియి చేయబడవు.

పి. ఎస్. తలాతి,
కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు.

ప్రకటన

భద్రాచల యాత్రికులకు ఇష్టులు యాత్రికులు ముందు జాగ్రత్తకై కొత్తగూడెము లేక భద్రాచలము రోడ్డు చేరుటకు అధమపక్షం 7 రోజులు ముందుగా కలరా నివారణకై నూనె ముందు వేసికొనవలెను.

అట్లు ముందు వేసికొన్నట్లు ఒక రిజిస్టర్డు మెడికల్ ప్రాక్టిషనరుగారి సర్టిఫికేటు చూపినచో, యాత్రికులు తిరుగా నూనెముందు వేసికొనవలసి వచ్చును. లేదా భద్రాచలమునకు వెళ్లి నీయక ఆటంకపరుచబడవచ్చును.

డిస్ట్రిక్టు హెల్తు ఆఫీసరు,
వరంగల్లు.

దక్షిణ రైల్వే

తగ్గింపు తిరుగుప్రయాణం టిక్కెట్లు

II, ఇంటర్, III తరగతులకు 1½ సింగిల్ ప్రయాణపు ఛార్జీలతో దిగువ హిల్ స్టేషనులకు యివ్వబడును.

1. ఉదకమండలము	5. జేరాడూన్	10. కుర్సియాంగ్
2. కూనూరు	6. పశాక్‌కోట	11. షిలాంగ్ ఔట్ ఏజన్సీ
3. కొడైకెనాల్ రోడ్డు (కొడైకెనాల్ ఔట్ ఏజన్సీతో సహా)	7. కొతగొడం	12. పోలక్
	8. అబూరోడ్	13. ధరంపూర్-పంజాబ్
	9. డార్జీలింగ్	14. పిపారియ

4. సిమ్లా

ఈ రైల్వేమీది అన్ని స్టేషనులనుండి 150 మైలుకుమించి దూరము గలిగిన స్టేషనులకు యివ్వబడును.

టిక్కెట్టు జారీచేయు కాలపరిమితి: 1954 ఏప్రిల్ 1 తేదినుండి 1954 అక్టోబరు 31 తేదివరకు.

టిక్కెట్లు అమలులో వుండగల కాలము: ప్రయాణము చేయు తేదీ అర్ధరాత్రినుండి 6 నెలలవరకు అమలులో వుండగలవు.

ఇంటర్, III తరగతి టిక్కెట్లకు ప్రయాణము చేయు రైలునుబట్టి, మెయిల్, ఎక్స్‌ప్రెస్ లేక సాధారణఛార్జీలు వసూలు చేయబడును.

రూల్సు ప్రకారము బర్తులు, సీట్లకు రిజర్వేషన్ చేయబడును. 8 ఫుల్‌లకు పైబడి 12 ఫుల్‌లలోపు బిడ్డలకు పైతగ్గింపురేట్లలో ½ రైలుఛార్జీ వసూలు చేయబడును. కాని స్టేషనుకు ఔట్ ఏజన్సీకల రోడ్డుప్రయాణమునకు పూర్తి ఛార్జీలు వసూలు చేయబడును.

రూల్సుప్రకారము తిరుగు ప్రయాణములో మధ్య ఆగవచ్చును. కాని ఆపుట్ పర్దు ప్రయాణములో మధ్యలో యెచ్చట ఆగుటకు వీలు లేదు.

ఆపుట్ పర్దు ప్రయాణములో తిమ గమ్యస్థానము చేరుటకుముందే తిరుగు టిక్కెట్లు పొందియున్నవారు తమ ప్రయాణమును ముగించుకొనుటకు అనుమతి యివ్వబడదు. ఇరువైపుల ప్రయాణమునకు రిజర్వేషన్ వసతులు కల్పింపబడగలవు. అపుడు ఇరువైపుల ప్రయాణమును ఒకే రూటులో విధిగా వెళ్లవలసియుండును.

కావలసిన యితర వివరములకు స్టేషనులవద్ద విచారింపవచ్చును లేదా చీఫ్‌కమర్షియల్ సూపరింటెండెంటు, దక్షిణరైల్వే, మద్రాసు-3, వారికి వ్రాయవచ్చును

Edited, Printed & Pudlished by S. Shambu Prasad at the Andhra Patrika Press, No. 1, Thambu Chetty St., Madras.

రేడియో

మంగళవారం, మార్చి 30 తేదీ

విజయవాడ

ఉ॥ 6-55 స్వాగతము 7 తెలుగు వా॥ 7-15 మద్రాస్ బి బలె 7-30 మద్రాస్ ఎ బలె 8-0 ఆంగ్ల వా॥ మ॥ 1-0 మద్రాస్ ఎ బలె 1-40 హిందీ వా॥ 1-50 తెలుగు వా॥ సా॥ 4-0 గానమధు 5-3 కె. పి. నారాయణరావు (వీణ) 6-0 సంగీత శిక్షణ 6-15 స్థానిక ప్రకటనలు 6-20 హిందుస్థానీ గాత్ర సంగీతం 6-50 గ్రామస్థుల కార్యక్రమం 7-0 తెలుగు వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 వాద్యబృందము 7-45 హిందీ నాటిక 8-0 కె. పి. నారాయణరావు (వీణ) 8-30 మరకోండ కమలాదేవి (గా 9.0 ఆంగ్ల వా॥ 9-15 ఆంగ్ల ప్రసంగం 9-30 ప్రసారసమాప్తి.

మద్రాసు (ఎ)

ఉ॥ 6-55 స్వాగతం 7-0 వాద్య సమ్మేళన 7-15 తమిళ వా॥ 7-30 అరుణాచలం 8-0 ఆంగ్ల వా॥ మ॥ 12-30 పి. జ్ఞానసుందరం (గా) 1-0 మహిళా మండలి 1-30 గీతమంజరి 1-40 హిందీ వా॥ 1-50 గానమంజరి 2-0 తమిళ వా॥ 2-10 మద్రాస్ బి బలె సా॥ 4-0 మద్రాస్ బి బలె 4-30 పాశ్చాత్య సంగీతం 5-30 టి. ఎస్. మణి (వయోలిన్) 6-0 ఆంగ్ల వా॥ 6-15 మణిభాగవతార్ (గా) 7-0 పార్వతీమహాదేవన్ (గా) 7-15 తమిళ వా॥ 7-30 తమిళ ప్రసంగం 7-45 తిరుచిబలె 9-0 ఆంగ్ల వా॥ 9-15 హిందీపాఠం 9-30 సంగీతోత్సవం (ఫిల్లీ రిలే) 11-0 ప్రసారసమాప్తి.

మద్రాసు (బి)

ఉ॥ 6-55 మద్రాస్ ఎ బలె 7-0 తెలుగు వా॥ 7-15 వాతాపరణం 7-30 మద్రాస్ ఎ బలె మ॥ 12-0 కార్మికుల కార్యక్రమం 12-30 మద్రాస్ ఎ బలె 1-0 తేవారం 1-30 ఆంగ్ల వా॥ 1-40 గీతమాలిక 1-50 తెలుగు వా॥ 2-0 పారంగి 2-15 ఎ. శాంతి వర్ధన (వీణ) సా॥ 4-0 టి. ఎస్. కోకిలం (గా) 4-30 మద్రాస్ ఎ బలె 5-30 మద్రాస్ ఎ బలె 6-15 సాయంసంగీతం 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7-0 తెలుగు వా॥ 7-15 గీతావళి వింజమూరి లక్ష్మి 7-30 ఐదు కోట్ల భారతీయులు (ప్రసంగం) గాడిచెర్ల హరిసర్వోత్తమరావు 7-45 మద్రాస్ ఎ బలె 9-15 తమిళ నాటిక 9-30 ఎం. గణేశన్ 10-0 వాద్య సంగీతం 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాదు

ఉ॥ 6-55 సుప్రభాత్ 7-0 తెలుగు వా॥ 7-15 ఎస్. ఎల్. ఎన్. శాస్త్రి (వయోలిన్) 7-45 మహమ్మద్ యాకూబ్ (ఘజలే) 8-0 ఆంగ్ల వా॥ 8-15 హిందీ వా॥ 8-30 గాత్రసంగీతం మ॥ 12-30 దాదా తుమ్రీ 12-50 మరాటీ వా॥ 1-0 మహిళా సమాజం 1-45 వాద్యస్వరం 1-50 తెలుగు వా॥ సా॥ 5-30 తుమ్రీ, ఘజల్ 5-45 శంకరరావ్-సితార్ 6-0 మరాటీలో కార్యక్రమం 6-30 సితార్ 6-40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ 7-0 తెలుగు వా॥ 7-15 గ్రామసీమ 7-45 కన్నడ వా॥ 8-0 'పొరజేఅంచే'-ప్రసంగం 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-20 గీతావళి. ఆర్. జానకీదేవి 8-30 వి. ఎస్. లక్ష్మీనారాయణ్ 9-0 ఆంగ్ల వా॥ 9-15 ఉర్దూ వా॥ 9-30 హిందీ నాటిక 10-0 గాత్రసంగీతం 10-30 ప్రసార సమాప్తి.

మాస్కో జిల్లాలోని ఆరిఖిహోవో—జ్యావో అనే గ్రామంలో ఇన్నివల సుప్రీమ్ సోవియెట్‌కు ఎన్నికలు జరిగినప్పటి దృశ్యం. 1885 నాటి యుద్ధంలో పాల్గొన్న ఒక వృద్ధయోధుడు, పి ఇ. ఆర్లోసిమోవ్ అనే అతడు తన ఓటింగు పత్రాలను తీసుకుంటున్నాడు. ఈ వృద్ధయోధుడు ఇప్పుడు నేతిమిల్లులో పని చేస్తున్నాడు.

ఆయుర్వేదవైద్య మండలి

ప్రభుత్వంతో సహకారానికి ఉపసంఘం

గుంటూరు, మార్చి 23: ఆంధ్రవైద్యమండలి స్థాయిసమితి శ్రీ రామమోహన ఆయుర్వేదకళాశాలలో వసాగుని వెంకటస్వామి నాయుడుగారి అధ్యక్షతన మొన్న సమావేశమై ఆంధ్రప్రభుత్వం ఆయుర్వేదవైద్యం గురించి నియమించిన కమిటీలో యీ మండలికి ప్రాతినిధ్యం లేకపోయినందుకు విచారిస్తూ అయినా ప్రభుత్వంతో సహకరించుటకు శ్రీ స్వామి హంసానందసరస్వతీ, శిష్టాసుబ్రహ్మణ్య శాస్త్రి చందూ, సుబ్బారావు, మల్లెల శేషాచలచక్రవర్తి, పెద్దింటి వెంకటాచార్యులు, వస్తాను వంకట స్వామి నాయుడుగార్లతో ఒక ఉపసంఘం వారి సూచనలు పరిశీలించాలని కూడ ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రవైద్యదమండలి మహాసభోత్సవాలు వరసాపురంలో జరపాలని నిర్ణయించారు.

హైదరాబాదు హిందీ ప్రచార సంఘం

హైదరాబాదు, మార్చి 25: ఈ నెల 17వ తేదీ ఉదయం 8 గంటలకు సంఘ ఉపాధ్యక్షులు శ్రీ గౌ. డాక్టరు చెన్నారెడ్డిగారి అధ్యక్షతన హైదరాబాదు హిందీ ప్రచారసంఘం అడ్‌హాక్ కమిటీ సమావేశం జరిగింది. పలువురు సభ్యులు సమావేశమునకు హాజరైరి.

దక్షిణ భారతీ హిందీ ప్రచారసభి సంయుక్త కార్యదర్శి శ్రీ రఘువర దయాళిమిశ్రగారి మరణమునకు సంతాపము ప్రకటించబడింది. సికింద్రాబాద్ ఖుమ్మంమెట్టులలో నడిచిన విశారదీ, ప్రవీణ విద్యాలయములలో లెక్కలను పరీక్షించుటకు ఆయవ్యయ పరిశీలకులు నియమింపబడిరి. సంఘపక్షమున నడపబడుచున్న హిందీసంఘ సమాచారము అనే తెలుగు బులిటెనును "ప్రభంతి" అనే పేరుతో సాహిత్యమాసపత్రికగా ప్రచురించుటకు నిర్ణయించబడినది. శ్రీ ఆంజనేయశిర్మ, దాశరథిగారలు పత్రికా సంపాదకులుగా నియమింపబడిరి.

హిందీ ప్రచార ముఖ్యోద్దేశములను విరివిగా ప్రచారము గావించుటకు సంఘపక్షమున కళావిభాగము ప్రారంభింపబడినది. తెలుగు, మహారాష్ట్రి, కన్నడ భాషలలో బురకథను, పువాడాను, లావణీని తియారు చేయించుటకు నిర్ణయమైనది. సికింద్రాబాదు హైదరాబాదుపట్టణములలో హిందీ తరగతులను నడిపించుటకు తిదితరమైన కార్యక్రమాలపములను పరిశీలించుటకు శ్రీ ఈశ్వరిభిక్షు, చంద్రశేఖర శాస్త్రి గారలు నియమింపబడిరి. కర్నాటక ప్రాంతమున పనిచేయుటకు కొంతమంది సహాయక ప్రచారకులు నియమింపబడిరి.

ఈ నెల 23వ తేదీ సాయంత్రం 4 గంటలకు హైదరాబాదు హిందీ ప్రచార సంఘ కార్యాలయంలో హైదరాబాదు విద్యాశాఖ మంత్రి గౌ. శ్రీ గోపాలరావు ఎగ్బోటేగారి గౌరవార్థం సమావేశం జరిగినది. తెలుగు, మరాఠీ, కన్నడము, హిందీ, ఉర్దూ విద్వాంసుల వేషులు సమావేశములో పాల్గొనిరి. శ్రీ రామకృష్ణధూత్ గారు హైదరాబాదు హిందీ ప్రచార సంఘ ఆశయములను వివరించుచు స్వాగత వ్యాసము నొసంగిరి.

పర్వ శ్రీ ఆర్. ఎమ్. జోషీ, దాశరథి, డా. ఆర్యేంద్రశర్మ, పిద్దియ్యపురాణిక్, ప్రొఫెసర్ అబ్దుల్ కాదర్ సర్వరీ గారలు రాజభాషయైన హిందీతోపాటు వివిధ ప్రాంతీయ భాషల, అభివృద్ధికి హైదరాబాదు హిందీ ప్రచారసంఘము చేయుచున్న కృషిని వివరించుచు ఉపన్యసించిరి.

శ్రీ ఎగ్బోటేగారు హిందీ ప్రచార సంఘ కార్యకలాపములను వివరముగా తెలుసుకొని గలిగినందులకు తమ సంతోషము వెలిబుచ్చిరి. భాషా సమస్య మీద తనకు ఉన్న ఉద్దేశ్యములు చెప్పి హిందీ ప్రచార సంఘము అవలంబించుచున్నదని చెప్పిరి. భారతి రాజ్యాంగ విధానములో హిందీ ప్రాంతీయ, భాషలు రెండింటికి గల పరస్పర సంబంధం స్పష్టంగా వివరిం[illegible] ఎందుకు ఇంకా [illegible] వివరించి [illegible] పూర్తి [illegible]

వరంగల్లు జిల్లా కాంగ్రెసు ఎన్నికలు

ఏప్రిల్ నెల 6 వ తేదిన ఏర్పాటు

వరంగలు, మార్చి 25: పరిపాలనా సౌకర్యం కొరకై వరంగల్లుజిల్లానుండి ఖమ్మంజిల్లాగా వేరుపరిచిన దండు నలగొండ వేర్పడు జిల్లా కాంగ్రెసు సంఘముల నెలకొల్పుటకు ప్రదేశ కాంగ్రెసు నిర్ణయించిన ఫలితంగా వరంగల్లుజిల్లా కాంగ్రెసు ఎన్నికలు ఏప్రిల్ 6 వ తేదిన జరిపించుటకు ఏర్పాట్లు చేయబడినవి. వరంగలు జిల్లాలో అదనముగా కరీంనగర్ జిల్లా నుండి పరకాల తాలూకాను, నల్లగొండ జిల్లా నుండి జనగామ తాలూకాను చేర్చినందున జిల్లా కాంగ్రెసు ప్రతినిధులసంఖ్య 46 కు పెరిగింది. ఎన్నికలు ఈ ఎన్నికలు జరుగవలయునో ఆధికారికంగా ప్రకటింపబడకున్నను, వరంగల్లు నగరములోనే ఈ ఎన్నికలు జరుగునని భావించబడుచున్నది. శ్రీ మహమ్మద్ షుకూరీ బేగ్ యం. యల్. ఏ గారు ఎన్నికల ఆఫీసరుగా ప్రదేశ్ కాంగ్రెసుచే నియుక్తులయిన విషయము "ఆంధ్రపత్రిక" పాఠకులకు విదితమే. (స్వ. వి.)

తెలంగాణా రచయితల సంఘం

మహబూబునగరం శాఖ

హైదరాబాదు, మార్చి 23: తెలంగాణారచయితలసంఘం మహబూబునగరంశాఖ ఈ క్రింది కార్యవర్గంతో ఏర్పడి పనిచేయుచున్నది.

అధ్యక్షులు: శ్రీ గంగాపురం హనుమచ్ఛర్మ; ఉపాధ్యక్షులు, శ్రీ యస్. శ్రీనివాసరావు; కార్యదర్శి, శ్రీ ముందరామారెడ్డి, సహాయ కార్యదర్శి, శ్రీ ఇరిటి వెంకటరామప్పయ్య, సభ్యులు శ్రీ పెద్దాపురం రంగారావు, శ్రీ నాగమల్లశిర్మ, శ్రీ బి. కిషన్ రావు, శ్రీ యామునాచార్యులు, శ్రీ యం. బి. వీరభద్రయ్య, శ్రీ ఇరివంటకృష్ణమూర్తి.

ఈ శాఖతరపున హిందీ సమ్మేళనాలు జిల్లా అంతటా జరుగడం అవసరమనీ గనుక ఈ మండలంలోని సాహితీ అభిమానులు, రచయితలు సంఘం లక్ష్యాలకొరకు కృషి చేయవలెనని శాఖా కార్యవర్గం విజ్ఞప్తి చేస్తున్నది.

సాహిత్య సంఘ వార్షికోత్సవములు

తిరువళూరు, మార్చి 22: రావుబహదూర్ కలవల కణ్ణంశెట్టిగారిహిందూ ఉన్నత పాఠశాలా సాహిత్యసంఘ వార్షికోత్సవం 21-3-54 వ తేదీ జరిగింది. డా॥ ఎ. అనంతనారాయణ అయ్యర్ ప్రసంగించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు 1953-54 సం॥లో సాహిత్యసంఘ వివిధ కార్యకలాపములకు సంబంధించిన వార్షిక నివేదికను చదివిన తరువాత శ్రీమతి భవానీ అనంతనారాయణ అయ్యర్, సాహిత్య పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టారు. తరువాత బాలురు 'మెయిడ్ ఆఫ్ బర్గోజ్' ఆంగ్ల నాటికను ఒక తెలుగు నాటికను ప్రదర్శించారు. శ్రీ జి. యమ్. హిమాచలపతిగారిచే నూతన ప్రాథమిక విద్యా ప్రణాళిక గురించి రచింపబడిన 'నవ్య యుగ' మను తమిళ నాటికను ప్రదర్శించారు. బాలికలు ప్రదర్శించిన బృందనాట్యములలో 'జిప్సీనాట్యము' సభికులను ఎక్కువగా ఆకర్షించింది. తెలుగు విద్యార్థి విద్యార్థినుల "పాడరా! ఓ తెలుగువాడా" అనుగేయ నాట్యము సభికులను ఎక్కువగా ఆకర్షించింది.

పంచేయాం అనుమానం వ్యక్తపరచబడుచున్నదో అర్థం కావడం లేదనిరి. ఈ సంఘ యాజమాన్యమున పని జేయు కార్యకర్తలు సర్వభాషా సమన్వయమును దృష్టిలో పెట్టుకొని పని చేయుచున్నారు. ఈ సంఘ ఆశయసాధనకు గాను పూర్తిగా సహకరించ గలవనిరి.

శ్రీ ఆంజనేయశిర్మగారు మంత్రిగారికి అభినందనములు తెలియజేయుచు దక్షిణ భారతీ హిందీ ప్రచారసభి ఎటువంటి సంఘర్షణలో పని చేయుచున్నది, ఏ విధంగా మహాత్ముడు ఉపదేశించిన మార్గంలో పని చేయుచున్నదీ వివరించిరి. అల్పాహారవిరామం [illegible]

కాకినాడలో దేవతా విగ్రహాలు

నూతనమగుండం త్రవ్వుతుండగా దొరికిన వైనం

కాకినాడ, మార్చి 25: ఇక్కడ జగన్నాథపురంలోని పర్వేశ్వరాలయావరణలో పూర్ణాహుతికొరకు హోమగుండం త్రవ్వుతుండగా 9 అంకెలతోను రాళ్లతోను దొరికినవి. ఒకటి నందీశ్వరుడు, రెండవది విఘ్నేశ్వరుడు, మూడవది నోటియందు సర్పముకలిగి మెలివాహనముగల స్వామి, మిగతా రెండు స్త్రీ విగ్రహములు. ఆ విగ్రహముల శిల్పమునుబట్టి అవి 800 సం॥రాలకు పూర్వమునాటివని అనుకొంటున్నారు. ఈ విగ్రహాలను చూచుటకు చుట్టుప్రక్కల గ్రామాలనుండి జనం చాలామందివచ్చి వెడుతున్నారు.

వెలిగల్లు ప్రాజెక్టు

ప్రభుత్వానికి విజ్ఞప్తి

కర్నూలు, మార్చి 27: పాపాగ్ని నదిమీద వెలిగలు ప్రాజెక్టునూ, కంచాలమ్మచెరువు ప్రాజెక్టునూ పంచవర్ష ప్రణాళికలో చేర్పించమని భారత ప్రభుత్వాన్ని కోరవలసిందిగా అధ్యక్షులు పార్లమెంటు సభ్యుడు జె. అదినారాయణరెడ్డిగారు ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం, ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారలకు విజ్ఞప్తులు సమర్పించారు. "1,100 చదరపుమైళ్ల వైశాల్యం, రెండులక్షలకు మించిన జనాభాగల రాయచోటి తాలూకాకు తుంగభద్ర, సిద్దేశ్వరం, గండికోటల వంటి ఏ పెద్దప్రాజెక్టులవల్ల ప్రయోజనకలగదు. పాపాగ్ని నదికి వెలగల్లు వద్ద ఆనకట్ట నిర్మించేదుకు దిగువపల్లి వద్ద ఆనకట్ట నిర్మించి తే ఎక్కువ ప్రాంతానికి ప్రయోజనకలుగుతుంది కంచాలమ్మ చెరువువల్ల 350 ఎకరాల భూమి సాగవుతుంది. కరువుతో జులలోకూడా రాయచోటి పట్టణానికి ఆ చెరువువల్ల నీళ్లు ఏపాయి కొగలవు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్రణాళికలకు కేంద్రప్రభుత్వం ఇచ్చిన అయిదుకోట్ల రూపాయల నిధితో అమలు జరిగే ప్రణాళికలలో బాహుదా ప్రాజెక్టునుకూడా చేర్చాలి" అనికూడా ఆ విజ్ఞప్తిలో ఉన్నది.

చేనేతపారిశ్రామికుల వృత్తి హక్కులు

కర్నూలు, మార్చి 25: శాసన సభ్యుడు ప్రకడకోటయ్యగారు స్థానిక పరిపాలనా శాఖ మంత్రి తిమ్మారెడ్డిగారిని కలుసుకుని చిత్తూరు జిల్లా పుత్తూరులోని చేనేత పారిశ్రామికులమీద కలిగిన బాధలను కోర్టులకు పిలిపిస్తున్నారు. కోర్టు ప్రక్కన పడుగులు పరవడం చేనేత పారిశ్రామికులవృత్తి హక్కుగా చాలా కాలంనుంచీ గుర్తించబడుతున్నది. కనుక చేనేతపారిశ్రామికులను ఆ విధంగా ఇబ్బంది పెట్టవద్దనీ, కేసులను ఉపసంహరించుకోరుమని ఆ పంచాయతీబోర్డు వారికి సూచించమని అభ్యర్థించుకున్నాను. అనికూడా ఆ విజ్ఞప్తిలో ఉన్నది.

'ఆంధ్రులు ఓర్పులు ఐక్యతతో మెలగాలి'

బరంపురం, మార్చి 25: పురమందిలో శ్రీ పండితి గోదావరిశిమ్రశిగారి అధ్యక్షతన బహిరంగసభి జరిగింది. అధ్యక్షులు మాట్లాడుతూ సింగుపురం, సరాయికెల్లా, కార్యవాక్, ప్రాంతాలు ఒరిస్సాలో కలపాల్సిన ఆవశ్యకత వివరించారు. శ్యామసుందరమిశ్రగారు, పక్కోరదాస్, చింతామణిపాణిగ్రాహి గోవింద ప్రధాన్ గార్లు ప్రసంగిస్తూ శ్రీకాకుళం జిల్లాలోని ఒరియా ప్రాంతాలను ఒరిస్సాలో కలిపే విషయమై ఆంధ్రులు, ఒరియులు, పరస్పరం అర్థం చేసుకోవాలనీ ఎక్కువతక్కువ కోరారు. అదివాని ప్రాంతి నిర్వాసితుల్ని సభికులు వ్యతిరేకించారు.

తిరుత్తని ప్రాంతంలో వర్తకుల లెక్కలు

తెలుగులోనూ ఇంగ్లీషులోనూ వ్రాయాలని ప్రభుత్వ పుత్తర్వు

తిరుత్తని, మార్చి 26: చిత్తూరుజిల్లాకు చెందిన తిరుత్తని తిరుతిర ప్రాంతాలలో వ్యాపారసంస్థలు, చిల్లర దుకాణాలాదిగాగల అన్నిటిలోను రోజువారీగా, జమాఖర్చు లెక్కలు యావత్తు ఇకనుంచి ఇంగ్లీషు లేక తెలుగు, హిందీ భాషలలోనే ఉండాలని ఆంధ్రప్రభుత్వ వాణిజ్య పన్నుల శాఖాధికారి (తిరుత్తనియందలి డెప్యుటి కమ్మర్షియల్ టాక్సు ఆఫీసరు) గారు ఒక సర్క్యులరు జారీచేసియున్నారు. ఈ సర్క్యులరు జారీ కావడంటకు కారణము తరతిరాలుగా తెలుగులో లెక్కలు వ్రాస్తూవుండిన తిమళులు పంతిముబట్టి అరబంలో లెక్కలువ్రాసి అధికారులకు, భాగాదారులకు ఇబ్బంది కలిగించడం పనిగా పెట్టుకొన్నందువల్ల ఈ ఉత్తరువులు జారీకావడినట్లు చెప్పబడుతూ ఉన్నది.

రామదాసు సహకార శిక్షణాలయ వార్షికోత్సవం

రాజమండ్రి, మార్చి 22: శ్రీ రామదాసు సహకార శిక్షణాలయ 25 వ వార్షికోత్సవం శ్రీ బిక్కిన వెంకటరత్నంచౌదరిగారి అధ్యక్షతన యీ నెల 21 వ శ్రీ విక్రమహాలులో జరిగింది. 'వందేమాతరం' జాతీయగీతంతో సభి ప్రారంభమైనది. శ్రీ బి. బావిసీడుగారు సభకాల చరిత్ర వివరించారు. శ్రీ కె. జగన్నోహనరావుగారు విద్యార్థి సంఘ కార్యకలాపాలు సమీక్షించారు. జిల్లా జడ్జి అద్దంకి వెంకటకృష్ణారావు పంతులుగారు శిక్షణ పూర్తిఅయిన విద్యార్థులకు హితవచనాలు పలికారు.

అధ్యక్షులు ప్రసంగిస్తూ డా॥ గురుమూర్తి, కీ. శే. రామదాసు పంతులుగార్లు యీ సంస్థకు చేసిన కృషి సభి నందించారు. ఆంధ్రలో సహకార సంస్థలు ఎలా పనిచేస్తున్నదీ తెలిపారు.

శ్రీమతి కృష్ణారావుగారు విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు తిరువాతి 'వెతిక్కిడ్డి, ఎవరు దొంగ?' నాటికలు ప్రదర్శింపబడినవి.

నెల్లూరు రోటరీ క్లబ్బు

నెల్లూరు మార్చి 25: నెల్లూరురోటరీక్లబ్ వారు నిన్న శ్రీ ముంగమూరు, వంకటసుబ్బారావుగారి అధ్యక్షతన సమావేశమై నూతన కార్యవర్గమును ఎన్నుకొన్నారు. అధ్యక్షులు డాక్టరు ఎనుగ సుందరరామిరెడ్డి, ఉపాధ్యక్షుడు డివిజనల్ యింజనీరు శ్రీ సాయిజీరావుగారు, కార్యదర్శి డాక్టర్ కె. మోహనరావు, సభిల రక్షణాధికారి సుంకు శంకర నారాయణశెట్టి, కోశాధికారి శ్రీ చక్కిరాల, రాజగోపాలరావు, డైరెక్టర్లు, మున్సిపల్ చైర్మన్ ఎ. పి సుబ్బారెడ్డి. డి. శ్రీనివాసులురెడ్డి, డి. సుబ్బరామిరెడ్డి, గారలు.

చీరాల రోటరీ క్లబ్బు

ఎన్నికలు

చీరాల, మార్చి 28: చీరాల రోటరీ క్లబ్బు సమావేశము నిన్న వి. కోటగారి అధ్యక్షతన జరిగెను. 1954-55 సంవత్సరమునకు కార్యనిర్వాహక వర్గ ఎన్నికలు జరుపబడినవి. ఈ క్రింది వారు ఏకగ్రీవముగ ఎన్నుకొనబడినారు.

అధ్యక్షులు: యార్లగడ రామనాథబాబుచౌదరిగారు, ఉపాధ్యక్షులు: డాక్టరు తామస్ కురువిల్లాగారు, కార్యదర్శి: పిల్లుట సుందరశాస్త్రిగారు, కార్యనిర్వాహక కార్యదర్శి: రావుల దేవేంద్రవాధమగారు, కోశాధికారి: పి. బి. చంద్రశేఖర్‌గారు, సహాయ కోశాధికారి: చింతలపాటి మహాదేవశాస్త్రిగారు, పార్లమెంట్-ఎట్-లార్జస్: వన్నెల గంటి చలపతిరావుగారు. తమను ఏకగ్రీవముగ ఎన్నుకొన్నందులకు రామనాథబాబుచౌదరిగారు వందనములర్పించారు.

రాంచీ ఆంధ్ర సమితి

రాంచీ మార్చి 20: రాంచీలోని ఆరువది మంది ఆంధ్రులు ఒక సమితిగా యేర్పడి యీనెల 14 వ ప్రాంతం భోత్సవము జరుపుకొన్నారు. వీరిలో చాలమంది మిలిటరీ(ఈస్టర్న్ కమాండు) లోను, ఎక్కౌంటెంటు జనరల్ ఆఫీసులోను, ఇంజనీరింగు ఫాక్టరీలోను ఉద్యోగములలోనున్నారు కలవల్ గుర్గా ప్రసాదరావుగారధ్యక్షులుగను, లంకలపల్లి గోపాలరావుగారుపాధ్యక్షులుగను, సైమధం ప్రభాకరరావు, బచ్చు బాలకృష్ణమూర్తిగారు కార్యదర్శులుగను యెన్నుకొనబడినారు. ఆంధ్ర పతకమందిరము, ఆంధ్రగ్రంథాలయము స్థాపింపబడినవి.

కవిసన్మానము

పులివెందుల, మార్చి 28: శ్రీ సరస్వతీవిలాస గ్రంథాలయమున కడప జిల్లా బిదివఉపాధ్యాయ మహాసభిలో పాల్గొన వాహ్వానింపబడిన తిరుపతి శ్రీ వేంకటేశ్వర కాలేజి ఆంధ్రప్రధానాధ్యాపకులు శ్రీ జిరెడ్డి చెన్నారెడ్డిగారిని సాహిత్య ప్రియులను పురప్రముఖులు సన్మానించారు. శ్రీ చెన్నారెడ్డిగారు నవ్యాంధ్ర సాహిత్య రీతులగూర్చి ఉపన్యసించిన పిమ్మట సభాధ్యక్షులు శ్రీ యస్. వి. నారాయణరెడ్డిగారలు శ్రీ కవిగారికి రు 116/ నగదు యిచ్చి సన్మానించారు. వందనములతో సభి ముగిసినది.

ఈస్ట్ కోస్ట్ రైల్వే.

1954 ఏప్రిల్ 1 నుండి మారు వేసవి టైమ్‌టేబిల్

* ఎక్స్‌ప్రెస్ & లోకల్ రైల్లు క్రొత్తగా ప్రవేశపెట్టబడినవి.
* లోకల్ రైలు బండ్లు పొడిగింపబడినవి.

1954 ఏప్రిల్ 1 నుండి రైల్లు రాకపోకలలో పాక్షికమైన మార్పులు చేయబడినవి. అందులో మిక్కిలి ప్రధానమైనమార్పులు దిగువ వివరింపబడినవి:

రైలు నెం. & వివరము	సేవక్	పోక.	సేవక్	రాక
అప్ రైల్లు				
6 అప్ హౌరా-బాంబే మెయిలు				
అలహాబాద్ మీదుగా	హౌరా	21-15	మొఘల్ సరై	08-34
43 అప్ హౌరా-మద్రాసు మెయిలు	హౌరా	16-50	వాల్తేరు	10-40
61 అప్ హౌరా-ఢిల